


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 223 పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం - 14 - జనవరి- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


# రైతులను నిండా ముంచిన జగన్




విజయవాడ: మూడు నెలల్లో కూటమి ప్రభుత్వం కూలిపోతుందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. జగన్ మాటలు వింటుంటే మతి చెలించి మాట్లాడుతున్నారనే అనుమానం కలుగుతోందని మంత్రి మండిపడ్డారు. జగన్ పని తీరు, వ్యవహారశైలి నచ్చక అనేక మంది నేతలు ఆ పార్టీని వీడుతున్నారని, అయినా ఆయన మాత్రం పద్ధతి మార్చుకోవడం లేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాన్ పార్టీ అధినేత పూర్తిగా నిరాశ, నిస్పృహల్లో కూరుకుపోయాయని, ఆ విషయం ఆయన మాటల ద్వారా అర్థమవుతోందని పార్థసారథి చెప్పుకొచ్చారు.

# ఉత్సాహంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



పొదిలి, : మానవతా స్వచ్ఛందసేవ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్వీ గార్డెన్‌లో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మహిళల ముగ్గుల పోటీలు, కోలాటం, కుర్చీలాట, హరిదాసుల కీర్తనలు సాంప్రదాయ వంట కాలు కళ్లకు కట్టేలా తెలియజేస్తూ అలరించాయి. ముందుగా మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని ముగ్గు లను అందంగా అలంకరించారు. వనజాక్షి ఆధ్వర్యంలో మార్కాపురం నుంచి వచ్చిన కోలాటబృదం ప్రదర్శించిన కోలాటం అక్కడికి వచ్చిన ప్రజలను ఎంతగానో అలరించింది. మహమ్మద్ రఫీ, బండి అశోక్ బృదంతో ఏర్పాటు చేసిన పాటకచేరి,

# ఏపీ ప్రభుత్వం కీలక ఆదేశాలు..




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో ఐదుగురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. చింతపల్లి ఏఎస్పీగా నవజ్యోతి మిశ్రా కు పోస్టింగ్ ఇవ్వగా.. నంద్యాల ఏఎస్పీగా మందా జావలి ఆల్ఫోన్స్ ను నియమించింది. అలాగే కాకినాడ ఏఎస్పీగా పాటిల్ దేవరాజ్ మనీశ్, తాడిపత్రి ఏఎస్పీగా రోహిత్ కుమార్ చౌదరి, రాజంపేట ఏఎస్పీగా మనోజ్ రామ్నాథ్ హెగ్డే బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# సోన్‌మార్గ్ టన్నెల్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ..



- ప్రధాని రాక నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు
- ఈ టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు చేశారు.
- జమ్ముకశ్మీర్‌లో 'జడ్ మోడ్' టన్నెల్ ఏర్పాటుతో కార్గిల్ మరింత సురక్షితంగా మారింది.

ఢిల్లి : ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ జమ్ముకశ్మీర్ లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించారు. ప్రధాని రాక నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. మిగతా..2లో

# కిషన్ రెడ్డి నివాసంలో సంక్రాంతి వేడుకలు...

## ప్రధాని మోదీతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన చిరంజీవి

ఢిల్లీలో సంక్రాంతి సంబరాలు

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నివాసంలో సందడి

ముఖ్య అతిథిగా ప్రధాని మోదీ... ప్రత్యేక అతిథిగా చిరంజీవి



ఢిల్లీ : ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నివాసంలో ఈ సాయంత్రం సంక్రాంతి వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా, చిరంజీవి ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. ఈ సంబరాలకు కేంద్రమంత్రులు, పీవీ సింధు, ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ నాగేశ్వరరెడ్డి వంటి వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా, ప్రధాని మోదీతో కలిసి చిరంజీవి జ్యోతి ప్రజ్వలన చేశారు. కిషన్ రెడ్డి ప్రధాని మోదీకి వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు. ఇక, సంక్రాంతి వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రముఖ సినీ గాయని సునీత తన పాటలతో అందరినీ

# ఎక్కడున్నా వదిలిపెట్టను..

## డీఎస్పీని బెదిరించిన జగన్..!



- పులివెందుల డీఎస్పీ మురళీనాయక్ ను వైఎస్ జగన్ బెదిరింపులు
- నేతలపై కేసులు పెట్టడంపై మాజీ సీఎం ఆగ్రహం వ్యక్తం
- వైసీపీ కార్యకర్తలపై కేసులు పెట్టడంపై డీఎస్పీని జగన్ నిలదీశారు.

కడప: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రెచ్చిపోయారు. పులివెందుల డీఎస్పీ మురళీనాయక్ ను వైఎస్ జగన్ బెదిరింపులకు. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు, నేతలపై కేసులు పెట్టడంపై మాజీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది వైసీపీ ప్రభుత్వమే అని, నిన్ను వదిలిపెట్టేది లేదంటూ డీఎస్పీ మురళీ నాయక్‌కు జగన్ వార్నింగ్ ఇచ్చారు.

## పథకాల అమలులో ఎవరికీ సందేహాలు

# అవసరం లేదన్న భట్టివిక్రమార్క

వ్యవసాయ యోగ్యత కలిగిన భూములకు ఎకరాకు రూ.12 వేలు చెల్లిస్తామని వెల్లడి

జాబ్ కార్డు తీసుకొని, 20 రోజులు పని చేసి ఉంటే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామని వెల్లడి



హైదరాబాద్: రైతు భరోసాపై తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా రైతు భరోసా ఇస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు రూ.2,000 కోట్లు, రైతు భరోసాకు రూ.19 వేల కోట్ల చొప్పున ఖర్చు చేసుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. ఈ పథకాల అమలులో ఎవరికీ సందేహాలు అవసరం లేదన్నారు. లబ్ధిదారుల ఎంపిక, అమలుకు విధివిధానాలు లోతుగా చర్చించాకే కేబినెట్ ప్రకటన చేసినట్లు చెప్పారు. వ్యవసాయ యోగ్యత కలిగిన భూములన్నింటికి ఎకరాకు రూ.12 వేలు చెల్లిస్తామన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొందిన రైతులకు కూడా ఈ పథకం వర్తిస్తుందన్నారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా మిగతా..2లో

# కేంద్ర మంత్రి ఇంటికి మెగాస్టార్ చిరంజీవి.. సంక్రాంతి వేడుకలు మామూలుగా లేవుగా..



- రంగురంగుల రంగవల్లులతో గ్రామాలు, పట్టణాలు ముస్తాబు
- గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇంట్లో సంక్రాంతి సంబరాలు హోరెత్తిపోతున్నాయి.

ఢిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. రంగురంగుల రంగవల్లులతో

## పతంగుల జాతర..

# ఆ కైట్స్‌కు భలే గిరాకీ

- పండగ వచ్చిందంటే చాలు యువత కైట్స్ ఎగురవేసేందుకు ఉత్సుకత
- ఎక్కడ చూసినా రంగు రంగుల కైట్స్ చూపరులను కనువిందు
- సంక్రాంతి పండగలో ప్రధానంగా వినిపించేది పతంగులు.




హైదరాబాద్, జనవరి 13: పతంగుల పండుగ అనే పిలుచుకునే సంక్రాంతి పండగు రానే వచ్చింది. సంక్రాంతికి సందర్భంగా స్కూళ్లకు వారం రోజుల పాటు సెలవులు ప్రకటించడంతో ఇప్పటికే చాలా మంది సొంతూళ్లకు వెళ్లిపోయారు. స్వగ్రామంలో కుటుంబసభ్యుల మధ్య పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటన్నారు. సంక్రాంతి పండగలో ప్రధానంగా వినిపించేది పతంగులు. పండగ వచ్చిందంటే చాలు యువత కైట్స్ ఎగురవేసేందుకు ఉత్సుకత చూపుతుంటారు. కొంత మంది పండుగకు ముందు నుంచే పతంగులను ఎగురవేస్తుంటారు. పండుగ మూడు రోజుల పాటు ఆకాశంలో పతంగుల జాతర

# ఎన్నికల్లో డమ్మీ హామీలిచ్చినట్టు.. ఏమైనా డమ్మీ చెక్ ఇచ్చావా..?

- రైతు ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ సర్కార్..
- చేతలు గడపదాటడం లేదు అని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు.
- రైతు భరోసా రూ. 15 వేలు అని చెప్పి రూ. 12 వేలు ఇస్తూ దగా
- వాస్తవాలు ప్రజలకు తెలియాలి. రైతులను రేవంత్ రెడ్డి మోసం చేసిన తీరుపై చర్చ




హైదరాబాద్: సంగారెడ్డి : కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఎన్నికల్లో డమ్మీ హామీలిచ్చినట్టు.. ఏమైనా డమ్మీ చెక్ ఇచ్చావా..? అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు ప్రసంగించారు. భోగభాగ్యాలను అందించే భోగి పండుగ, కొత్తకాంతులను తెచ్చే సంక్రాంతి పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. రైతు ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ సర్కార్.. రైతులను కుడి ఎడమలుగా దగా చేస్తోంది. అడుగడుగునా మోసం చేస్తోంది. రైతుల విషయంలో కాంగ్రెస్ పార్టీ మాటలు కోటలు దాటుతున్నాయి.. చేతలు గడపదాటడం లేదు అని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. రైతు రుణమాఫీ గురించి పాలమూరు జిల్లాలో రెండు నెలల కిందట సీఎం రేవంత్ రెడ్డి రూ. 2 వేల 750 కోట్ల రుణమాఫీ విడుదల చేసినట్టు చెక్ ఇచ్చారు. ఇవాళ్టికి కూడా సంగారెడ్డికి డబ్బులు రాలేదు. ఇంతకుముందే మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లా రైతులతో మాట్లాడాను. ఎక్కడ కూడా ఒక్క రూపాయి డబ్బు పడలేదని రైతులు చెప్పారు. సీఎం ఇచ్చిన చెక్‌కు విలువ లేదా..? అసలు ఏమన్న గౌరవం ఉందా ఈ ప్రభుత్వానికి. నవంబర్ 30న చెక్ ఇచ్చారు. ఈ రోజుకు రైతుల అకౌంట్లలో డబ్బులు పడలేదు. నువ్వు ఏమైనా డమ్మీ చెక్ ఇచ్చావా..? ఎన్నికల్లో డమ్మీ హామీలు ఇచ్చినట్టు..? మిగతా..2లో

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై మూడు కేసులు నమోదు..




కరీంనగర్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి పండుగపూట బిగ్ షాక్ తగిలింది. ఆయనపై పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. కరీంనగర్ వన్ టౌన్ పీఎస్‌లో ఈ కేసులు నమోదు అయ్యాయి. కరీంనగర్ ఆర్డీవో, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పీఏల ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్ యాక్టు 132, 115 (2), 352,292 కింద కేసులు నమోదు అయ్యాయి. మరో ఫిర్యాదు ఆధారంగా 126 (2),115(2) పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆదివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. సమావేశంలో ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, సంజయ్ కొట్టుకున్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా సమీక్షా సమావేశంలో ప్రభుత్వ పథకాలపై చర్చ జరిగింది. మిగతా..2లో

# పందెం రాయళ్ల పంచాంగం.. వాళ్లదే హవా




సంక్రాంతి వచ్చిందంటే.. కోడి పందాలు మొదలవుతాయి. కోడి పందాల్లో శుభ ముహూర్తం చూసుకొని మరీ పందెం రాయుళ్లు...

సంక్రాంతి వచ్చిందంటే.. కోడి పందాలు మొదలవుతాయి. ఈ పందాలను వీక్షించేందుకే కాదు.. వీటిని ఆడేందుకు దేశ విదేశాల నుంచి భారీగా నగదుతో గోదావరి జిల్లాలకు పలువురు వచ్చి వాలతారు. జూదం, బెట్టింగ్ చేసే వాళ్లు కోళ్లపై లక్షల రూపాయిలు.. మరి కొందరైతే కోట్లాది రూపాయిలు పెట్టి ఈ పందాల్లో దిగుతారు. అయితే ఈ కోడి పందాల్లో శుభ ముహూర్తం చూసుకోని మరీ పందెం రాయుళ్లు... మరీ బరిలో దిగుతారని నిర్వాహకులు సోదాహరణగా వివరిస్తున్నారు. కోడిని సంస్కృతంలో కుక్కుట అంటారు. దీంతో ఈ కోళ్ల పంచాంగానికి కుక్కుట శాస్త్రమని పేరు ఉందని చెబుతున్నారు. అయితే ఈ శాస్త్రాన్ని మాత్రం రాసింది ఎవరో.. తెలియదని వారు స్పష్టం చేస్తున్నారు. అంతేకాదు.. ఈ కుక్కుట శాస్త్రంలో ఈ కోళ్ల పందాలకు సంబంధించి ఎంతో విలువైన సమాచారం ఉందని పేర్కొంటున్నారు. అత్యధిక పందెం రాయుళ్లు ఈ శాస్త్రాన్ని తూ చా తప్పకుండా.. పాటిస్తున్నారని వారు సోదాహరణగా వివరిస్తున్నారు. కోడి పందాల్లో ఇవి సైతం ముఖ్యం వారం, తిథి, వర్జ్యం, దిశ, నక్షత్ర బలం అధారంగా అంటే.. కుక్కుట శాస్త్రంలోని అంశాలను పరిగణలోకి తీసుకొని కోడి పుంజులను నిర్వహకులు బరిలో దింపుతారు. ముఖ్యంగా యజమాని జాతక బలంతోపాటు కోడి జాతక బలాన్ని సైతం చూస్తారని పేర్కొంటున్నారు. ఈ రెండు అంశాలు సరిపోలినట్లయితే.. బరిలో నిలిచిన కోడి పుంజు.. తప్పక గెలిచి తీరుతోందని వాటి యజమానులు ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. మిగతా..2లో

## సోన్‌మార్గ్ టన్నెల్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ..

మొదటి పేజి తరువాయి

టన్నెల్ ప్రారంభోత్సవంలో జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు. శ్రీనగర్ నుంచి కార్గిల్ వెళ్లే దారిలో శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఈ టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు చేశారు. భారత రక్షణ రంగానికి వ్యూహాత్మకంగా ఈ టన్నెల్ చాలా కీలకం కానుంది. ఈ జడ్ మోడ్ సొరంగం 6.5 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ టన్నెల్ ద్వారా ఏ సీజన్‌లోనైనా లడఖ్‌కు చేరుకోవడానికి వీలవుతుంది. టన్నెల్‌కు సంబంధించి 2015లో ప్రారంభమైన నిర్మాణ పనులు గత ఏడాది పూర్తయ్యాయి. ఈ జెడ్ మోడ్ టన్నెల్ భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా కీలకమైనది. దాదాపు సముద్రమట్టానికి 8,500 అడుగుల ఎత్తులో దీన్ని నిర్మించారు. అత్యంత శీతలమైన లడఖ్‌ను ఏ సీజన్‌లో అయినా సందర్శించేందుకు ఈ టన్నెల్ ఉపయోగపడనుంది. ఈ సొరంగం రవాణా వ్యవస్థతోపాటు రక్షణ వ్యవస్థకు కూడా కీలకం కానుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి టన్నెల్ ద్వారా వెళ్లొచ్చు. జమ్ముకశ్మీర్‌లో 'జడ్ మోడ్' టన్నెల్ ఏర్పాటుతో కార్గిల్ మరింత సురక్షితంగా మారింది. గతంలో కార్గిల్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడగా భారత్ ఏకంగా యుద్ధమే చేయాల్సి వచ్చింది. శీతాకాలంలో తీవ్రంగా మంచు కురిసే సమయాన్ని ఆసరా చేసుకుని ఉగ్రవాదులు భద్రతాబలగాలపై దాడులకు తెగబడ్డారు. అప్పట్లో కార్గిల్ ప్రాంతం పాకిస్థాన్ ఉగ్రవాదుల హస్తగతమైతే శ్రీనగర్‌లేహ్ మధ్య రాకపోకలు నిలిచిపోయేవి. ఇప్పుడు సొరంగం ద్వారా సైన్యం కార్గిల్‌కు వేగంగా చేరుకునే అవకాశం ఉంది.

## ఎక్కడున్నా వదిలిపెట్టను.. డీఎస్పీని బెదిరించిన జగన్..!

### జిల్లాలో వెలుగు చూసిన అరుదైన జంతు జాతి.. ఆందోళనలో ప్రజలు..

మొదటి పేజి తరువాయి

నిన్న (ఆదివారం) తన సోదరుడు వైఎస్ అభిషేక్ రెడ్డి అంత్యక్రియల సందర్భంగా పులివెందులకు మాజీ ముఖ్యమంత్రి జగన్ వచ్చారు. కార్యక్రమం అనంతరం వెళ్లిపోయే సమయంలో తన హెలీప్యాడ్ వద్దకు డీఎస్పీ మురళీనాయక్‌ను జగన్ రప్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీకి జగన్ వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ కార్యకర్తలపై కేసులు పెట్టడంపై డీఎస్పీని జగన్ నిలదీశారు. విచారణ పేరుతో తమ వారిని వేధిస్తావా? అంటూ ధ్వజమెత్తారు. వైసీపీ అధికారంలోకి వస్తే ఏపీలో నువ్వు ఎక్కడ ఉన్నా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఎంపీ అవినాశ్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి, వర్రా రవీంద్రారెడ్డి విషయంలో తప్పు చేస్తున్నావంటూ డీఎస్పీని జగన్ బెదిరించారు. మీరు నమోదు చేస్తున్న కేసులన్నీ తప్పుడు కేసులేనని, టీడీపీ నేతలు చెప్పినట్లుగా వ్యవహరిస్తున్నావంటూ మురళీ నాయక్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మారకపోతే భవిష్యత్తులో దారుణ పరిస్థితులు ఎదుర్కొంటావంటూ హెచ్చరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎక్కడ ఉన్నా వదిలిపెట్టనని జగన్ బెదిరింపులకు దిగారు. మాజీ సీఎం స్థాయి వ్యక్తి నేరుగా బెదిరించడంతో డీఎస్పీ మురళీ నాయక్ మౌనంగా ఉండిపోయినట్లు తెలుస్తోంది.

## కేంద్ర మంత్రి ఇంటికి మెగాస్టార్ చిరంజీవి.. సంక్రాంతి వేడుకలు మామూలుగా లేవుగా..

మొదటి పేజి తరువాయి

కోడి పందేలు, ఎడ్ల పందేలతో పండగను ఘనంగా నిర్వహిస్తున్నారు. మరోవైపు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి  ఇంట్లో సంక్రాంతి సంబరాలు హోరెత్తిపోతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ లోని ఆయన నివాసంలో ఇవాళ(సోమవారం) సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు పలువురు కేంద్ర మంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. కాగా, మెగాస్టార్ చిరంజీవి , ఎంపీలు లక్ష్మణ్, అనురాగ్ ఠాకూర్, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు, లక్ష్మణ్, గోడెం నగేష్, బాలశౌరి, కొండ విశ్వేశ్వర్ రెడ్డి , డి.కె.అరుణ సహా పలువురు తెలంగాణ బీజేపీ నేతలు సైతం వేడుకలో పాల్గొన్నారు. అలాగే లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, జ్యోతి రాధిత్య సింధియా, మనోహర్ లాల్ కట్టర్, పెమ్మసాని చంద్రశేఖర్, బండి సంజయ్, సతీశ్ చంద్ర దూబే, శ్రీనివాస్ వర్మ హాజరయ్యారు. మరోవైపు పలువురు ఎంపీలు, పారిశ్రామికవేత్తలు, బీజేపీ నేతలు కిషన్ రెడ్డి నివాసానికి భారీగా చేరుకున్నారు. కేంద్ర మంత్రి నివాసానికి చేరుకున్న ప్రధాని మోదీకి కిషన్ రెడ్డి, చిరంజీవి, పెమ్మసాని చంద్రశేఖర్ సాదర స్వాగతం పలికారు. సంక్రాంతి వేడుకల నేపథ్యంలో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా కిషన్ రెడ్డి ఇంటిని ముస్తాబు చేశారు. అతిథులకు తెలుగు వంటలను సైతం రుచి చూపించేలా పలు వంటకాలను సిద్ధం చేశారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై మూడు కేసులు నమోదు..

మొదటి పేజి తరువాయి

ఈ సమావేశానికి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సహా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మైక్ తీసుకుని మాట్లాడే ప్రయత్నం చేశారు. దీంతో ఆగ్రహానికి గురైన కౌశిక్ రెడ్డి నువ్వు ఏ పార్టీ అంటూ సంజయ్‌ను ప్రశ్నించారు. దమ్ముంటే కాంగ్రెస్ టికెట్‌పై గెలవాలని సవాల్ చేశారు. దీంతో ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది. వాగ్వాదం కాస్తా ముదిరి ఇద్దరూ ఒకరిపై మరొకరు చేయి చేసుకున్నారు. మంత్రుల ఎదుటే కొట్టుకున్నారు. దీంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు కౌశిక్ రెడ్డిని కలెక్టరేట్ నుంచి బలవంతంగా బయటకు లాక్కెళ్లారు. వివాదం నేపథ్యంలో అక్కడంతా గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. కాగా, బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా మాట్లాడడం ఏంటని కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. మరోవైపు కౌశిక్ రెడ్డి ఎక్కడుంటే అక్కడ వివాదాలు ఉంటాయని కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కైట్స్ ఫెస్టివల్ ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ అమ్ముడుపోయారని పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. సంజయ్‌ను నువ్వు ఏ పార్టీ అని అడిగితే కాంగ్రెస్ పార్టీ అని చెబుతున్నారన్నారు. అలా అయితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ టికెట్‌పై గెలిచి చూపించాలని కౌశిక్ రెడ్డి సవాల్ చేశారు. కేసీఆర్ పెట్టిన భిక్ష వల్ల నువ్వు ఎమ్మెల్యేగా గెలిచావని.. అలాంటిది ఆయనపైనే విమర్శలు చేస్తున్నావు, నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నావన్నారు. తాము కచ్చితంగా నిలదీస్తామని.. అడుగడుగునా అడ్డుకుంటామని తెలిపారు. కాగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీరుపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని మంత్రి ఉత్తమ్ తీవ్రంగా ఖండించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌ను అడ్డుకుని దాడి చేయడంపై కరెక్ట్ కాదంటూ మండిపడ్డారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పేదవానికి మేలు జరిగే కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తన ఏ మాత్రం బాగోలేదని మండిపడ్డారు. పోలీసులు అదుపు చేసిన ఆగకపోవడం దారుణమని అన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## పథకాల అమలులో ఎవరికీ సందేహాలు అవసరం లేదన్న భట్టివిక్రమార్క

మొదటి పేజి తరువాయి

వ్యవసాయ శాఖ రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు తీసుకున్న కుటుంబం కనీసం 20 రోజులు పని చేసి ఉండి, సెంటు భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అందుతుందన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు కూడా పూర్తిగా అర్హులనే ఎంపిక చేస్తామన్నారు. గ్రామ సభలను ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలను అధికారులు వెల్లడించాలన్నారు. గ్రామసభల్లోనే లబ్ధిదారుల ఎంపిక, ఖరారు జరుగుతుందన్నారు. గ్రామ సభల్లోని అర్హులైన వారికి పథకాల అనుమతి పత్రాలు అధికారులు, ప్రజాప్రతినిధులు అందజేస్తారన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం సంక్షేమ పథకాలు అమలవుతున్నాయా? లేదా? అనేది ఇందిరమ్మ కమిటీలు పర్యవేక్షిస్తాయని వెల్లడించారు. సంక్షేమ పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీలు కీలకమన్నారు.

## ఎన్నికల్లో డమ్మీ హామీలిచ్చినట్టు.. ఏమైనా డమ్మీ చెక్ ఇచ్చావా..?

మొదటి పేజి తరువాయి

నీవు ఇచ్చిన చెక్ ఎందుకు పాసైతలేదు. దీనిమీద స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. అధికారులు తప్పు చేస్తే చర్య తీసుకోండి. చెక్ బౌన్స్ అయిందా..? లేదా చెక్ దారి తప్పిపోయిందా..? ఎందుకు రైతుల అకౌంట్లలో డబ్బులు పడటం లేదు. అందరికీ రుణమాఫీ అని కొంతమందికే పరిమితం చేశారు. రూ. 2 లక్షల కంటే ఎక్కవ ఉన్న వారు అప్పులు తెచ్చి కడితే కూడా ఇప్పటికీ రుణమాఫీ కాలేదు. బోనస్ బోగస్‌గా మారింది. కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తానని దగా చేశారని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రైతు భరోసా రూ. 15 వేలు అని చెప్పి రూ. 12 వేలు ఇస్తూ దగా చేశారు. ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమని చెప్పకనే చెబుతున్నారు. ఎన్నికలప్పుడు అరచేతిలో వైకుంఠం చూపి.. ఎన్నికలయ్యాక మొడి చేయి చూపిస్తున్నారు. సంక్రాంతి పండుగకు ఊరేళ్తే రైతులతో మాట్లాడి.. కాంగ్రెస్ సర్కార్ మోసాలను చెప్పండి. రుణమాఫీ బాధలు, బోనస్ మాటలు, పంటల బీమా గురించి మాట్లాడండి. కేసీఆర్ పాలనలో రైతులను కాపాడుకున్నారు.. రేవంత్ 13 నెలలో ఎలా మోసం చేశారో చెప్పండి రైతులకు. వాస్తవాలు ప్రజలకు తెలియాలి. రైతులను రేవంత్ రెడ్డి మోసం చేసిన తీరుపై చర్చ పెట్టండి. అయితే ఎగవేతలు.. లేదంటే కోతలు.. ఈ విధంగా రైతులకు తీవ్ర అన్యాయం చేశారు. రైతుల కష్టాలు తెలుసుకుని వారికి భరోసా ఇవ్వండి.. కాంగ్రెస్ మీద పోరాటానికి సన్నద్ధం కావాలి. ప్రభుత్వం మెడలు వంచి ఈ పథకాలను అమలు చేసేలా పోరాటం చేయాలని హరీశ్‌రావు పార్టీ కేడర్‌కు పిలుపునిచ్చారు.

# రైతులను నిండా ముంచిన జగన్

మొదటి పేజి తరువాయి




కూటమి ప్రభుత్వంలో రైతులంతా సంతోషంగా ఉన్నారని, ధాన్యం సేకరణ విషయంలో జగన్ ప్రభుత్వం ఎలా మోసం చేసిందో రైతులకు తెలుసని మంత్రి విమర్శించారు. బిందు సేద్యం, పామాయిల్, మామిడి, ధాన్యానికి మద్దతు ధర వంటి వాటితో అన్నదాతలు సంతోషంగా ఉన్నారని, రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతోందని తెలిపారు. అందుకే ఈ సంక్రాంతికి గత ఐదేళ్లలో ఎన్నడూ లేనంత సంతోషంగా అన్నదాతలు ఉన్నారని మంత్రి కొలుసు పార్థసారథి చెప్పుకొచ్చారు.

### ఆనందంగా సంక్రాంతి..

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ.. "రైతుల నుంచి దాదాపు 29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 24 గంటల్లోనే వారికి డబ్బులు చెల్లించాం. అందుకే రైతులు నేడు చాలా సంతోషంగా సంక్రాంతి పండగ నిర్వహించుకుంటున్నారు. గత ప్రభుత్వం చేసిన మోసాలను రైతులు ఒక్కసారి గుర్తు చేసుకోవాలి. ధాన్యం సేకరించి జగన్ ప్రభుత్వం డబ్బులు చెల్లించకపోతే మా ప్రభుత్వం ఆ బకాయిలు చెల్లించింది. ధాన్యం సేకరణలో వైసీపీ ప్రభుత్వం అన్నదాతలను మోసం చేసింది. వైసీపీ ప్రభుత్వంలో అన్యాయంగా రద్దు చేసిన అనేక కార్యక్రమాలను పునరుద్ధరించాం. ప్రతినెలా ఒకటో తేదీ నాటికి పెంచిన పెన్షన్లతో ఇళ్లకు వెళ్లి అందిస్తున్నాం. వచ్చే విద్యా సంవత్సరం నాటికి ప్రతి కుటుంబానికీ రూ.12 వేలు తల్లికి వందనం పేరుతో ఇవ్వబోతున్నాం. సూపర్ సిక్స్‌లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేస్తున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి మా భూమి మాదే అనే ధైర్యం ప్రజలకు కల్పించాం. అన్న క్యాంటీన్ల ద్వారా పేదల పొట్ట నింపే కార్యక్రమం సీఎం చేపట్టారు.

### వైసీపీ పాలనలో అధోగతి..

వైసీపీ హయాంలో సంక్రాంతి పండగకు స్వగ్రామాలకు వెళ్లలేమని ఏపీ ప్రజలు బాధపడేవారు. నేడు ఊరూరా రోడ్లు వేయడంతో సొంతూళ్లకు ఆనందంగా వెళ్లారు. ఏపీలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. సంక్రాంతి పండగను సంబరంగా చేసుకుంటున్నారు. పారిశ్రామికంగా ఈ రాష్ట్రం వైసీపీ పాలనలో అధోగతి పాలైంది. కూటమి ప్రభుత్వం వచ్చాక లోకేశ్ విదేశీ పర్యటనలు చేపట్టి పెట్టుబడులను తీసుకువచ్చారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో చాలా మంది పారిశ్రామికవేత్తలు ఏపీ వైపు చూస్తున్నారు. గత ప్రభుత్వంలో ఓ పరిశ్రమ పెట్టాలంటే తమకేంటని పాలకులు దోచుకున్నారు. 2018-19లో డేటా సెంటర్?కు 130 ఎకరాలు కేటాయిస్తే వైసీపీ పాలనలో అసలు పట్టించుకోలేదు. రాష్ట్రంలో వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లేక వలసలు వెళ్లారు. వచ్చే రెండేళ్లల్లో రాష్ట్రంలో లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తున్నాయి.

### లోకేశ్ వల్లే..

చంద్రబాబుపై నమ్మకంతో ప్రజలంతా పండగ చేసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే ఏపీ గాడిన పడిందని, అభివృద్ధి జరుగుతోందని ప్రజలు నమ్ముతున్నారు. వైసీపీ నేతలు రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేస్తున్నారు. జగనన్న కాలనీలకు - ఎన్టీఆర్ నగర్ పేరు సబబేనని భావిస్తున్నాం. జగన్ ఇప్పుడు కూడా నేర ప్రవృత్తితో వ్యవహరిస్తున్నారు. ఇప్పటికీ తీరు మార్చుకోకుంటే ప్రజలు ఈసారి మరింత బలంగా బుద్ధి చెబుతారు. మూడు నెలల్లో ప్రభుత్వం పడిపోతుందని జగన్ వ్యాఖ్యలు హాస్యాస్పదం. జగన్ పగటి కలలు కంటున్నారా?.. రాత్రి కలలు కంటున్నారా?.. లేక రాజకీయ పరిస్థితులకు మైండ్ చలించి మాట్లాడుతున్నారా? అనే అనుమానం కలుగుతోంది. వైనాట్ 175 అన్న నినాదం ఏమైందో ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో అందరికీ తెలుసు. వైసీపీ నేతల గాలి మాటలను పట్టించుకోమని" చెప్పారు.

# పందెం రాయళ్ల పంచాంగం.. వాళ్లదే హవా

మొదటి పేజి తరువాయి

### పందెం కోళ్లు ఎన్ని రకాలో తెలుసా..? ఏ రోజుల్లో ఏ కోడి పుంజు గెలుస్తోందంటే..?



కోడి పుంజుల్లో వివిధ రకాలు ఉన్నాయి.. కాకి, నెమలి, డేగ ఇలా పలు రకాల కోడి పుంజులున్నాయి. కోడి పుంజుల్లోని రకాలన్ను బట్టి.. వాటికి పేర్లు పెడుతోంటారు. అయితే మూడు రోజుల సంక్రాంతి పర్వదినాల్లో తొలి రోజు భోగి. ఈ రోజు.. నెమలి జాతి రకానికి చెందిన కోడి పుంజులు గెలుస్తాయని చెబుతున్నారు. ఇక రెండో రోజు సంక్రాంతి. ఈ రోజు.. కాకి జాతికి చెందిన కోడి పుంజులు బరిలో నిలిపితే.. విషయం తథ్యమని పేర్కొంటున్నారు. అలాగే చివరి రోజు.. కనుమ పండగ నాడ ఎర్ర కాకి డేగలు బరిలో నిలిపే మాత్రం తమ సత్తా చాటుతాయని కుక్కుట శాస్త్రాన్ని అవపోసన పట్టిన వారు వివరిస్తున్నారు.

### యజమాని పేరులోని..

అలాగే ఈ శాస్త్రం ప్రకారం.. యజమాని పేరులోని తొలి అక్షరాన్ని పరిగణలోకి తీసుకొని లెక్కిస్తారు. ఆ క్రమంలో వారి నక్షత్రాలను పరిగణలోని తీసుకొంటారు. అలాగే ఏ దిశలో నుంచి కోడిని బరిలో దింపితే.. యజమాని దశ తిరుగుతోందో కూడా ఈ కుక్కుట శాస్త్రం స్పష్టంగా వివరిస్తోందని వారు పేర్కొంటున్నారు. దీనిని పలువురు పక్కాగా అనుసరిస్తారని అంటున్నారు. ఇంకా సోదాహరణగా అందరికి అర్థమయ్యేలా వివరించాలంటే మాత్రం ఆదివారం, శుక్రవారం అయితే.. ఉత్తర దిశ. అదే సోమ, శనివారాల్లో అయితే దక్షిణ దిశ. మంగళవారం అయితే తూర్పు దిశ.. అలాగే ఇక మిగిలిన బుధవారం, గురువారాల్లో అయితే.. పడమర దిశ నుంచి కోళ్లను బరిలోకి దింపుతారని కోడి పందాల నిర్వహణలో తల పండడమే కాకుండా.. కుక్కుట శాస్త్రాన్ని సైతం ఔపోసన పట్టిన వారు పక్కా దిశ, దశలతో సోదాహరణగా వివరిస్తున్నారు.

# ఉత్సాహంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

మొదటి పేజి తరువాయి




నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించాయి. ముఖ్యంగా సాంప్రదాయ వంటకాలను తయారు చేసి కార్యక్రమా నికి వచ్చిన ప్రజలకు రుచి చూపించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లా డుతూ ప్రస్తుత కాలంలో మన సంప్రదాయాలు కనుమరుగౌతున్న తరుణంలో మాన వతా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యం లో సాంప్రదాయాలను గుర్తు చేస్తూ కార్యక్రమం నిర్వహిం చడం శు భపరిణామమన్నారు. ఆట, పాటల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాన వత సభ్యులు సామంతపూడి నాగేశ్వరరావు, శ్రీని వాసరావు, కల్లం సుబ్బారెడ్డి, యల మందారెడ్డి, శ్రావణి, తానికొండ వెంకట్రావు, మేడా నరసింహారావు తది తరులు పాల్గొన్నారు.

### పోలీసు స్టేషన్‌కు సంక్రాంతి శోభ

మార్కాపురం : స్థానిక పోలీసు స్టేషన్‌లు సంక్రాంతి శోభను సంతరించుకున్నాయి. భోగి, సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని మార్కాపురం టౌన్, రూరల్ పోలీసు స్టేషన్‌లకు చెందిన మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డు సిబ్బంది రెండు స్టేషన్‌ల ముందు సాంప్రదాయబద్దంగా కల్లాపి చల్లారు. సంక్రాంతిని ఆహ్వానిసూ పలు రకాల రంగులతోరంగవల్లులను కళాత్మకంగా తీర్చిదిద్దారు. గిద్దలూరు : పట్టణంలోని కుసుమ హరనాథ మందిరం ఆవరణలో నియోజకవర్గ దేవాలయాల కమిటీ, విశ్వహిందూ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి 4 బహుమతులతోపాటు పది మంది కన్సోలేషన్ బహు మతులు విజేతలకు అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతి అందజేశారు. ప్రథమ విజే తగా బెల్లం హిమబిందు, ద్వితీయ బహుమతి దుద్యాల వందన, తృతీయ బహుమతి తూర్పునాటి నరసమ్మ, నాల్గవ బహుమతి గాదంశెట్టి అంకితసాయి దక్కించు కున్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు చేరెడ్డి యర్రారెడ్డి, మాజీ సర్పంచ్ దప్పిలి విజయ భాస్కర్‌రెడ్డి, వేంకటేశ్వరస్వామి దేవస్థాన అధ్యక్షులు వీరయ్య, వివిధ వర్గాల ప్రతినిధులు కిరణ్, బాలు, నాగేశ్వరరావు, నరసింహరావు, దాతలు పాల్గొన్నారు.

# పతంగుల జాతర.. ఆ కైట్స్‌కు భళే గిరాకీ

మొదటి పేజి తరువాయి



ఎక్కడ చూసినా రంగు రంగుల కైట్స్ చూపరులను కనువిందు చేస్తుంటాయి. ఆకాశం రంగుల మయం అయిందా అన్నట్లుగా గాలిలో పతంగులు ఎగురుతూ కనిపిస్తుంటాయి. బిల్డింగ్‌పైకి ఎక్కి యువత కైట్స్‌ను ఎగురవేస్తుంటారు. మార్కెట్‌లో దొరికే వివిధ రకాల గాలిపటాలను తీసుకువచ్చి పోటాపోటాగా పతంగులు ఎగురవేస్తుంటారు యువత. గట్టి గట్టిగా కేకలు పెడుతూ ఎంజాయ్ చేస్తుంటారు. వీరి సందడితో పాటు డీజే మోత మోగుతుంది. ఎక్కడికక్కడ భవనాలపై డీజే సౌండ్లతో.. యువత కేకలతో దద్దరిల్లి పోతుంది. సూర్యోదయం అవ్వగానే పరుగున వెళ్లే యువత సాయంత్రానికి గాని ఇంటికి చేరుకోరు. అంతగా సందడి చేస్తారు. ఆడిపాడి ఎంజాయ్ చేస్తుంటారు. ఇప్పుడు మార్కెట్లోకి కొత్తకొత్త పతంగులు అందుబాటులోకి వచ్చాయి. హీరోల ఫోటోలు, అలాగే చిన్న పిల్లలు ఇష్టపడే కార్టూన్ ఫోటోలతోనూ పతంగులు మార్కెట్లోకి వచ్చాయి. పెద్ద మొత్తంలో పతంగులతో మార్కెట్లోనూ సందడి నెలకొంది.

### పతంగులకు ఫేమస్ ప్లేస్...

హైదరాబాద్‌లో అనేక ప్రాంతాల్లో పతంగులను అమ్ముతుంటారు. అయితే పతంగుల అమ్మకానికి పెట్టింది పేరుగా చార్మినార్ వద్ద ఉండే గుల్జార్ హౌజ్ నిలిచింది. ఇక్కడ ఎన్నో వేల రకాల పంతగులు అందుబాటులో ఉంటాయి. గుల్జార్ హౌజ్‌తో పాటు మూసాబౌలి, బేగంబజార్, దూల్ పేట్, లాల్ దర్వాజా తదితర ప్రాంతాల్లో గాలిపటాలను అమ్ముతుంటారు. ఒక్కప్పుడు గుండుబాగు స్థావరంగా నిలిచిన దూల్‌పేట్‌లో ఇప్పుడు పతంగుల అమ్మకాలు జరుగుతున్నాయి. చెడు వ్యాపారన్ని పక్కన పెట్టేసి మరీ పతంగుల తయారీనే వ్యాపారంగా పెట్టుకున్నారు అక్కడి స్థానికులు. అయితే ఈ వ్యాపారంలో ఆశించిన స్థాయిలో ఆదాయం రాదని అక్కడి వ్యాపారులు చెబుతున్నారు. అయినప్పటికీ పతంగుల తయారీకి వెనక్కి తగ్గేదే లేదన్నది వారి మాట. సంక్రాంతిని పురస్కరించుకున్న రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో తయారైన వివిధ రకాల కైట్స్ కూడా హైదరాబాద్‌కు చేరుకున్నారు. దీంతో ఆయా మార్కెట్లలో పతంగుల జోరు కొనసాగుతోంది.

### లోకల్ మాంజానే బెస్ట్...

మరోవైపు ఎంతో ప్రమాదకరమైన చైనా మాంజాను ప్రభుత్వం బ్యాండ్ చేసిన విషయం తెలిసిందే. దీంతో లోకల్ మాంజాకు భారీగా డిమాండ్ పెరిగింది. నగరంలోని మంగళహట్ ఏరియాలో చాలా మంది లోకల్ మాంజాను తయారుచేస్తుంటారు. లోకల్ మాంజాతో పాటు బరేలీ, కృష్ణ, గన్, సిక్స్ కాట్, 12 కాట్, నైన్ కాట్ అంటూ పలు రకాలు మాంజాలను వారు తయారు చేస్తారు. ఇప్పుడు లోకల్ మాంజాకే గిరాకీ ఎక్కువగా ఉందని వ్యాపారులు సైతం చెబుతున్నారు. చైనా మాంజాతో ప్రమాదం ఉందని.. లోకల్ మాంజానే ఉపయోగించి.. సేఫ్‌గా పతంగులను ఎగురవేయాలని పలువురు చెబుతున్న మాట.


### ఆ పతంగులకే గిరాకీ

ప్రస్తుతం మార్కెట్‌లో బంగారం, వెండి పూతలతో చేసే పతంగులకు భలే గిరాకీ ఉంది. మామూలుగా పేపర్, మెటల్, ప్లాస్టిక్ వంటి ఐటెమ్స్‌తో పతంగులను తయారు చేయడం కామన్. అయితే బంగారం, వెండి పూతలతో చేసిన పతంగులు మార్కెట్లో తెగ సందడి చేస్తున్నాయి. వీటి ధరకు కూడా చాలా కాస్టిలీనే అని చెప్పుకోవాలి. గ్రామ్ గోల్డ్ కోటెట్ గిఫ్ట్ ప్యాక్‌కు ధర రూ.200 నుంచి రూ. 500 వరకు ఉండగా.. సిల్వర్ ప్యాక్ ధర రూ.850 వరకు అమ్ముతున్నారు. ఇక ఈ రెండింతో పాటు జర్మన్ సిల్వర్, మెటల్ రైట్, సిల్వర్ చక్కి, సీసం ఫుడ్, జైపూర్ మీనా ఆర్ట్ వర్క్ తో కూడిన గిఫ్ట్ ప్యాక్స్‌కు మార్కెట్లోకి వచ్చాయి. జనం కూడా వీటిని కొనేందుకు ఎగబడుతున్న పరిస్థితి.

### ఎంజాయే కాదు.. జాగ్రత్త కూడా ముఖ్యమే..

కైట్స్ ఎగురవేస్తూ ఎంజాయ్ చేయడమే కాదు.. అజాగ్రత్తగా ఉంటే ప్రమాదం భారిన కూడా పడే అవకాశం ఉటుంది. పతంగులు ఎగురవేసేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవడం బెటర్. పతంగుల కోసం ఉపయోగించే మాంజాను పట్టుకునే ముందు చేతి వేళ్లకు టేప్ చుట్టుకోవడం మరిచిపోవద్దు. దీని వల్ల పతంగులు ఎగురవేసేటప్పుడు మాంజా వల్ల చేతి వేళ్లకు ప్రమాదం జరుగకుండా ఉంటుంది. గమనిక: పతంగులు ఎగురవేసే సమయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా ప్రహరీ గోడ ఉండే బిల్డింగ్‌లను ఎంచుకోవాలి. అలాగే కరెంట్ తీగల విషయంలో కూడా అలర్ట్‌గా ఉండండి.. పండుగను ఎంజాయ్ చేయండి.

## పాపని విశ్వనాథం దంపతుల
# స్మారక క్రీడోత్సవాలు ప్రారంభం



ఆత్మకూర్ (కదిలించే వార్త) జనవరి 13: హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కేంద్రంలో భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వదినాలను పురస్కరించుకొని పాపని విశ్వనాథం లలిత దంపతుల స్మారక క్రీడోత్సవాలను వారి కుమారుడు బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పాపని రవీందర్ వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాంగణంలో క్రీడాకారులకు క్రీడా వస్తువుల అందజేసి ఆటలను ప్రారంభించారు. సోమవారం వాలీబాల్ క్రీడలు జరుగగా మంగళవారం కబడ్డీ ఆటలు జరుగుతాయని విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు, మంగళవారం రోజున మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేతుల మీదుగ బహుమతులు ప్రధానం జరుగుతుందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మకూర్ (కదిలించే వార్త) జనవరి 13: మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాల లో 1999-2000 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ప్రాంగణంలో ఆత్మీయ సమ్మేళనం సిల్వర్ జూబ్లీ ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్వవిద్యార్థులు బాల్య స్మృతులను నెమరువేసుకున్నారు, 25 సంవత్సరాల తరువాత కలుసుకోవడం తో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు ఆనాటి ప్రధాన ఉపాధ్యాయులు పి ఆనంద్ కుమార్ , ఉపాధ్యాయులు కిరణ్మయి, నిర్మలాదేవి, కనకదుర్గ, హైమావతీ , ఈశ్వరయ్య , సాంబయ్య, వేణుగోపాల్, సోమయ్య , వీరయ్య, ప్రతాప్, రాజేంద్రప్రసాద్, మోహన్రెడ్డి రమణాచారి, గోపాల్ రెడ్డి

**రామస్వామి, జనార్ధన్ రెడ్డి**

కర్ణాకర్ రావు, రాజిరెడ్డి,వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కేశవ మూర్తి, శ్రీనివాస్ లను పూర్వ విద్యార్థులు పూల గుచ్చాలుతో శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రంలో విద్యార్థులు చిమ్మని దేవరాజు, భయ్యా తిరుపతి, కాడబోయిన రమేష్, పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం పట్టణంలోని క్రీడా మైదానంలో సాంప్రదాయ సంక్రాంతి పండుగ ఆవిష్కరణ చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్.

-పట్టణంలో మకర సంక్రాంతి వేడుకలను ప్రారంభించన మంత్రి సత్య కుమార్ యాదవ్.



ధర్మవరం,(కదిలించే వార్త) జనవరి 13: మకర సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ వేడుకలను ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. తొలుత సాంప్రదాయ పద్ధతిలో ఎద్దుల బండిలో సంక్రాంతి పండుగ వేషధారణలో పంచ కట్టి క్రీడా మైదానంలోకి ప్రవేశించారు. అనంతరం క్రీడా మైదానంలో ఉన్నటువంటి బిజెపి నాయకులను కార్యకర్తలను అధికారులను మాట్లాడి వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి భోగిమంటలను ప్రారంభించారు. భోగి మంటల నడుమ మహిళలు తమ పాటలతో అందరినీ డుడు బసవన్న ప్రదర్శన కూడా అందర్నీ ఆకర్షించే విధంగా జరిగింది. డిఎస్పి శ్రీనివాసులు ఆదేశాల మేరకు పట్టణ సిఐలు నాగేంద్రప్రసాద్ రెడ్డప్ప, ఎస్సైలు సిబ్బంది కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక్కం మధుసూదన్ రెడ్డి, ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు,ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, బిజెపి నాయకులు అంబటి సతీష్ కుమార్, డోలా రాజారెడ్డి, శ్యాం కుమార్, సాకే ఓబులేష్, జింక చంద్రశేఖర్, జనసేన పార్టీ నాయకులు రాజారెడ్డి, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.





# ప్రారంభమైన భోగి పండుగ సంబరాలు



వేంపల్లె (కదిలించే వార్త) జనవరి 13: వేంపల్లి మండలం వ్యాప్తంగా సంక్రాంతి పండుగ సంబరాలు ప్రారంభమయ్యాయి. సోమవారం భోగి సందర్భంగా ప్రజలు భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నాలుగు గంటలకే లేచి భోగి మంటలు వేసి సంబరాలు చేసుకున్నారు.పిల్లలు, పెద్దలు తలంటు స్నానం చేసి కొత్త బట్టలు ధరించి భోగి పండుగ జరుపుకున్నారు. ఒకరినొకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు తమ ముంగిట ముత్యాల ముగ్గులు వేయడంతో సంక్రాంతి శోభ సంతరించుకుంది. అలాగే ధనుర్మాసం సందర్భంగా మహిళలు, భక్తులు ఆలయాలకు వెళ్లి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందుకున్నారు.

## అర్బన్ నియోజకవర్గ ప్రజలకు
# ఎమ్మెల్యే దగ్గుపాటి సంక్రాంతి శుభాకాంక్షలు

ఈపండుగ భోగ భాగ్యాలు తీసుకురావాలని ఆకాంక్ష

సంక్రాంతి ప్రతి ఇంట కొత్త వెలుగులు తీసుకొస్తాయన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జనవరి 13: అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించడాన్ని మకర సంక్రమణము అని, ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారన్నారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. సంక్రాంతి పండుగను మొదటి రోజు భోగి మంటలతో, రెండవ రోజు సంక్రాంతి పండుగను పొంగలి, పిండివంటలతో, పితృ దేవతలు, దేవుళ్ల పూజలతో, మూడవ రోజు కనుమ పండుగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలన్నారు. రైతుల జీవితాల్లో నిత్య సంక్రాంతులను కొనసాగించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో వచ్చే సంక్రాంతికి రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. అర్బన్ నియోజకవర్గంలోని ప్రతి ఇంటా ఈ పండుగ వెలుగులు నింపే విధంగా దేవున్ని ప్రార్థిస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# దరఖాస్తు గడువు పొడిగించండి



(కదిలించే వార్త) జనవరి 13: కడప జిల్లాలో వివిధ కార్పొరేషన్ల కింద లబ్ధిదారులకు యూనిట్లు మంజూరు చేయడానికి ఈనెల 8వ తేదీన బీసీ సేవా సహకార సంస్థ విడుదల చేసిన ప్రకటనలకు సంబంధించి దరఖాస్తు గడువును పొడిగించాలని కడప జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ప్రసాద్ రావు ఓ ప్రకటనలో కోరారు వివిధ కార్పొరేషన్లకు చెందిన లబ్ధిదారుల ఎంపికకు ఈనెల 8వ తేదీ నుండి 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోమని ప్రకటనలో తెలిపారు అయితే ఈనెల 12వ తేదీ వరకు కూడా సంబంధిత వెబ్సైట్ అందుబాటులో లేదని దానివలన జిల్లాలో ఇప్పటివరకు ఎవరు దరఖాస్తు చేసుకోలేకపోయారని తెలిపారు అంతేకాక వివిధ కులాలకు చెందిన అభ్యర్థులకు వారి కులం సర్టిఫికెట్ ఇన్కమ్ సర్టిఫికెట్ పొందుటకు ఈ గడువులో ఐదు రోజులు సెలవు దినాలు వచ్చినందున అభ్యర్థు లుఅవసరమైన సర్టిఫికెట్ కూడా పొందలేకపోతున్నారు అందువలన వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఈనెల 30 తేదీ వరకు దరఖాస్తు గడువు పొడిగించాలని కోరుచున్నాము జిల్లాలో బ్రాహ్మణ కార్పొరేషన్ కింద కేవలం 9 యూనిట్లు కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు అయితే జిల్లాలో ఉన్న బ్రాహ్మణ అభ్యర్థుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వీటి సంఖ్యను పెంచాలని జిల్లా యంత్రాంగాన్ని కోరుతున్నట్లు తెలిపారు.




## అభిమానుల ఆధ్వర్యంలో
# - పుత్తా లక్ష్మీరెడ్డి జన్మదిన వేడుకలు

ముఖ్యఅతిథిగా కేక్ కట్ చేసిన - మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి..



వల్లూరు (కదిలించే వార్త) జనవరి 13: ఆపద అంటే పలికే గొప్ప నాయకుడు ప్రజా సేవకుడు పుత్తా లక్ష్మిరెడ్డి జన్మదిన వేడుకలను పుత్తా అభిమానులు వెంకటేశాపురం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి, కమలాపురం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం గ్రామ టిడిపి నాయకులు పుత్తా అభిమాని దాసరి శ్రీనివాసులు ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కటింగ్ చేసిన వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వరరెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుత్తా లక్ష్మిరెడ్డి ప్రజా సేవకుడిగా ప్రజల మనసులలో తనదైన శైలిలో ప్రజల మనిషిగా నిలిచారని తెలిపారు, సమాజంలో ప్రజలకు ఆయన అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు, ప్రజా అభిమానం, ఆయనపై చూపుతున్న ప్రజల ప్రేమకు ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో ఆయన జరుపుకోవాలని ఆయుస్సు సంపూర్ణంగా ఉండాలని ఆ దేవుని కోరుకుంటున్నట్టు తెలియపరిచారు, ఈ వేడుకలలో స్థానిక టిడిపి నాయకులు దాసరి శ్రీనివాసులు, అక్కి నరసింహ, మాజీ సర్పంచ్ రామ సుబ్బారెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్, కడప పార్లమెంట్ తెలుగు యువత సెక్రటరీ కొప్పల చిట్టిబాబు, రాజేష్, సునీల్ గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..




## అంగరంగ వైభవంగా శ్రీ గోదాదేవి సమేత
# శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం




(కదిలించే వార్త) జనవరి 13: వేంపల్లెలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసంలో భాగంగా శ్రీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం తాళమేలాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించామని ఆలయ ఈఓ విశ్వనాథ రెడ్డి తెలిపారు.ఆలయ అర్చకులు అచ్యుత్ నారాయణాచార్యుల నేతృత్వంలో భక్తుల సహకారంతో స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. మహిళలు కోలాటం చేశారు.బచ్చు వెంకటసుబ్బారావు, కదిరేపల్లి ప్రసాద్ రెడ్డి,భవనాసి రామ్మోహన్ రెడ్డి,సోమా శంకర్ రెడ్డి దంపతుల సహకారంతో కల్యాణోత్సవం నిర్వహించినట్లు తెలిపారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు.






## కూడేరు జోడి
# లింగాలకు క్షీరాభిషేకం



కూడేరు (కదిలించే వార్త) జనవరి 13: భోగి పండుగను పురస్కరించుకొని కూడేరులో ప్రసిద్ధి గాంచిన శివపార్వతుల జోడు లింగాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఆలయ అర్చకులు మహేష్ ప్రవీణ్ స్వాములు శివపార్వతుల జోడి లింగాలకు క్షీరాభిషేకం ,రుద్రాభిషేకం వంటి పూజలు చేశారు .తర్వాత వివిధ రకాల పుష్పాలతో జోడు లింగాలను విశేషంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శివపార్వతులను దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు.

# హెచ్ డి యస్ సభ్యుడిగా సురేష్ గోపి

తనకల్లు (కదిలించే వార్త) జనవరి 13: తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ సొసైటీ (పి హెచ్ డి ఎస్) సభ్యుడిగా సురేష్ గోపిని ఎంపిక చేసినట్లు కూటమి నాయకులు తెలిపారు. బిజెపి ఎస్సీ మూర్చ జిల్లా మాజీ కోశాధికారిగా చేసిన ఆయనకు సభ్యుడుగా నియమించిన దానికి పలువురు నాయకులు హర్షం వ్యక్తంచేశారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ కదిరి ఎమ్మెల్యే కందుకుంట వెంకటప్రసాద్ మాజీ ఎమ్మెల్యే పార్థసారధి అభినందనలు తెలిపారు.



# సిపిఎం ఆధ్వర్యంలో కడదరకుంటలో ఆటల పోటీలు



కూడేరు (కదిలించే వార్త) జనవరి 13: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కూడేరు మండల సిపిఎం ,అనుబంధ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం కూడేరు మండల పరిధిలోని కడదరకుంటలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.తాడు లాగుట, చెంచాలాట , మ్యూజికల్ చైర్, డాన్స్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు అ పార్టీ నేతలు పెన్నులు ,కంపాక్స్ లు , పుస్తకాలు ,ఇతర సామాగ్రిని అందజేశారు . కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నారాయణరెడ్డి, వీరప్ప, వెంకటేష్ ,రాధాకృష్ణ , మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.




# ఆల్ డిక్షన్ లో సంక్రాంతి సంబరాలు

కార్మికులకు ఆటల పోటీలు

సందడి సందడిగా డిక్షన్ కార్మికులు - హెచ్ఆర్ మేనేజర్ నరేష్..



కడప (కదిలించే వార్త) జనవరి 13: సంక్రాంతి పండుగ సందర్భంగా సందడి సందడిగా మారిన ఆల్ డిక్షన్, ఆకట్టుకున్న సంప్రదాయ దుస్తుల పోటీలు, కనువిందు చేసిన రంగవల్లులు, కడప నగరంలోని ఇండస్ట్రియల్ పార్కు ఆల్ డిక్షన్ లో కార్మికులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని ఆల్ డిక్షన్ కంపెనీ హెచ్ ఆర్ మేనేజర్ నరేష్ అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల పోటీలలో 1000 మంది పైగా పాల్గొన్న కార్మికులు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్టిక్ ప్లేస్మెంట్ ఆఫీసర్ సురేష్ కుమార్ పాల్గొన్నారు, విజేతలకు ఒకటవ బహుమతి, రెండో బహుమతి, మూడవ బహుమతులను ఈనెల 26వ తేదీన రిపబ్లిక్ డే సందర్భంగా ఆరోజు ఇవ్వడం జరుగుతుందన్నారు, ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది ఒత్తిడిని అధిగమించేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు, ఆటలు శారీరక వ్యాయామానికి సమానంగా పనిచేస్తాయని తెలిపారు, ఆటలతో మనశాంతి దొరుకుందన్నారు, ఈ కార్యక్రమంలో రాధా కృష్ణ, వాకిద్, అరుణ్ గోసిక్, వికాస్ మణికంఠ రెడ్డి, ఆల్ డిక్షన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు..




## తనకల్లు సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి

# జిల్లా ఉపాధ్యక్షులుగా బైక్ భాస్కర్ రెడ్డి



తనకల్లు (కదిలించే వార్త) జనవరి 13: కదిరి నియోజకవర్గం తనకల్లు మండలం చీకటిమనపల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీ బైక్ ఆ భాస్కర్ రెడ్డి ని వైఎస్ఆర్సిపి శ్రీ సత్య జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్న సందర్భంగా నాయకులు కార్యకర్తలు వారి గృహానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ జోన్ లింగా లోకేష్ రెడ్డి ,మండల కన్వీన మసూదన్ రెడ్డి ,రిటైర్డ్ అధ్యాపకులు సుకుమార్ రెడ్డి దేశాయి భక్తవశన్ రెడ్డి ,యేసయ్య సంజీవరెడ్డి తనకల్లు వార్డు మెంబర్ బాబ్జాన్ సమరసింహారెడ్డి మొదలు కార్యకర్తలు నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా పుత్తా లక్ష్మిరెడ్డి జన్మదిన వేడుకలు

## అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్

## పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన పుత్తా లక్ష్మిరెడ్డి..



వల్లూరు (కదిలించే వార్త) జనవరి 13: ప్రజా సేవకుడు ప్రజల మనిషి కమలాపురం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి జన్మదిన వేడుకలు, ప్రత్యేకంగా వల్లూరు మండలంలో పుత్తా అభిమానులు భారీ కేకులు ఏర్పాటుచేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, మండల పరిధిలోని అచ్చింతరాయపల్లి ప్రీమియర్ లీగ్ కమిటీ సభ్యులు మామిళ్ళ చిన్నారెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి భారీ కేక్ ఏర్పాటు చేయడంతో అభిమానుల ఆహ్వానం మేరకు వచ్చి కేకు కటింగ్ చేసిన పుత్తా లక్ష్మిరెడ్డి, అనంతరం అభిమానులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి వారు మాట్లాడుతూ ప్రజా సేవకుడు ప్రజల మనిషి, ప్రజలకు ఆపద అన్న అంటే పలికే గొప్ప నాయకుడు అన్నారు, ప్రత్యేకంగా వల్లూరు మండలంలో పుత్తా లక్ష్మిరెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించడం మాకు చాలా ఆనందకరమని తెలిపారు, అనంతరం పుత్తా లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ మీ ఆదరణ అభిమానం నాపై ఇంతగా ఉంచి నన్ను మీరంతా అభిమానించినందుకు ప్రతి ఒక్క అభిమానికి పేరుపేరునా కృతజ్ఞతలు అని తెలియజేశారు, మీ ప్రేమ మరువలేనిది అని అన్నారు, ఈ కార్యక్రమంలో వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వరరెడ్డి, మాజీ ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, పుత్తా ఈశ్వర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు ( అంజి ), టిడిపి నాయకులు సునీల్ కుమార్ రెడ్డి, కడప పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శ వెంకట సుబ్బరాయుడు, కడప పార్లమెంట్ తెలుగు యువత సెక్రటరీ కొప్పల చిట్టిబాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దూరి సురేష్, రాజేష్, సునీల్, పెంచల్ రెడ్డి, ఓబులేష్ యాదవ్, సుబ్బారెడ్డి, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

## తెలుగు ప్రజలకు గుర్తుకు వచ్చేది

# సంక్రాంతి పండుగ స్వర్గీయ ఎన్టీఆర్

## టిడిపి నాయకులు ఆమూరి బాలదాసు కొండా సుబ్బయ్య..




కడప (కదిలించే వార్త) జనవరి 13: భారతదేశంలో తెలుగు ప్రజలంటే గుర్తుకొచ్చేది మొట్టమొదటిగా స్వర్గీయ నటరత్న నందమూరితారక రామారావునని, తెలుగువారికి అతి పెద్ద పండుగ అయినటువంటి సంక్రాంతి పండుగ రోజున కూడా ఆయనే గుర్తుకొస్తారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు కడప నగర ఉపాధ్యక్షులు టిడిపి కొండా సుబ్బయ్య లు అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మాజీ సైనిక ఉద్యోగి ఎన్టీఆర్ అభిమాని దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ లోని ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి కేక్ కట్ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ సంక్రాంతి అంటే తెలుగు ప్రజలకు ఎంతో భక్తి శ్రద్ధలతో కూడుకున్న పండుగని తెలుగు ప్రజలకు ఎంతో ఇష్టమైన నాయకుడు కూడా ఎన్టీఆర్ అని అన్నారు అలాంటి నాయకుడిని సంక్రాంతి పండగ పర్వదినాన గుర్తు చేసుకోవడం ఎంతో అవసరం అన్నారు. సంక్రాంతి పండుగను పిల్లాపాపలతో బంధువులతో జిల్లా వాసులు సంతోషంగా పండుగను జరుపుకోవాలన్నారు. జిల్లా వాసులకు దేవుడు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకుడు చీకటి చార్లెస్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి బండి జయ శేఖర్, మేకల దేవ, మహిళా అధికార ప్రతినిధి కటారి స్వర్ణలత, రెండవ డివిజన్ అన్నిక రమణ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకృష్ణ గోదాదేవిల కళ్యాణం

## ఘనంగా ముగిసిన ధనుర్మాస వేడుకలు



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 13: పులివెందుల పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో సోమవారం శ్రీకృష్ణ గోదాదేవిల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ధనుర్మాస పూజా కార్యక్రమాలు అత్యంత ఘనంగా ముగిశాయి. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీకృష్ణ ,గోదాదేవిల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకుముందు శ్రీరంగనాథ స్వామి వారి ఆలయంలో శ్రీరంగనాథ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక గోదాదేవి ఆలయంలో శ్రీకృష్ణ గోదాదేవిల కళ్యాణాన్ని శాస్త్ర యుక్తంగా మేలతాళాల మధ్య వైభవ వేద సాంప్రదాయాల ప్రకారం నిర్వహించారు.శ్రీ రంగనాథ దేవస్థానం చైర్మన్ చింతకుంట సుధాకర్ రెడ్డి ,ఈవో కొట్టే వెంకటరమణ తదితరులు ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా ఉండి కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణ అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కావించారు. ఈ కళ్యాణోత్సవంలో ఉభయ ధారులు శ్రీనివాసులు ,మంజుల దంపతులు- తిరుపాలు, సుబ్బమ్మ దంపతులు పాల్గొన్నారు. అలాగే కార్యక్రమంలో చల్లా చంద్రశేఖర్, చిలకా గోపాల్ రెడ్డి శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు పలువురు పంతులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ ఉల్లిమెళ్ల లేక్ ఫ్రంట్ లో

# కూచిపూడి నృత్య ప్రదర్శనలు



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 13: పులివెందులలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉల్లిమెళ్ల లేక్ ఫ్రంట్ లో సోమవారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా సోమవారం సాంస్కృతిక కార్యక్రమంలో మనస్ డాన్స్ అకాడమీ, కదిరి - బెంగళూరు వారు నిర్వహించు కూచిపూడి నృత్య ప్రదర్శనలో భాగంగా కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు, బ్రహ్మంజ, దేవాది దేవా గణపతి దేవా మొదలగు పాటలకు నృత్య ప్రదర్శన చేశారు. ఈ పాటలు ప్రేక్షకులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి, సాయంత్రం భోగిమంటల్లో చెట్టు బెరడులు, పాత కలప వేసి, ఆవు పేడతో చేసిన పిడకలను భోగి దండలుగా గుచ్చి భోగి మంటల్లో వేసి ఘనంగా భోగి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి బి. సుధాకర్ మరియు సీనియర్ అసిస్టెంట్ బి. వరప్రసాద్ రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# శిల్పారామం సంక్రాంతి సంబరాలు




పులివెందుల (కదిలించే వార్త) జనవరి 13: పులివెందులలో ని శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. సంక్రాంతి సంబరాలలో భాగంగా భోగి పండుగ రోజు కూరగాయల యన్. నాగేంద్ర ప్రసాద్,. ఎన్ జి ఎస్ వెజిటబుల్ మార్కెట్, పులివెందుల వారి సహకారంతో ప్రముఖ ఇంద్రజాల మాంత్రికుడు ఉపేంద్ర చే ఇంద్రజాల ప్రదర్శన ప్రేక్షకులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలో గొడుగు మాయం చేయడం, మెడలోపలికి కత్తి దింపడం, కోడిగుడ్లు నోట్లు, చెవిలో నుంచి తీయడం, బ్లేడ్స్ మింగి దారంతో లాగడం, డబ్బాలో వాటర్ పోసి ఫ్లవర్స్ తీయడం, రిబ్బన్లు తీయడం, చేంజింగ్ బ్యాగ్ తో హాస్యం ప్రదర్శించడం తదితర ఐటమ్స్ తో ప్రేక్షకులను అలరించారు. సాయంత్రం భోగిమంటల్లో చెట్టు బెరడులు, పాత కలప వేసే. ఆవు పేడతో చేసిన పిడకలను భోగి దండలుగా గుచ్చి ఈ భోగి మంటల్లో వేసి ఘనంగా భోగి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కూరగాయల నాగేంద్ర ప్రసాద్, పరిపాలన అధికారి బి. సుధాకర్, ఫీల్డ్ సూపర్వైజర్ ఇస్మాయిల్, సుబ్బా రావు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# నిత్యాన్న పథకానికి విరాళం




చక్రాయ పేట (కదిలించే వార్త) జనవరి 13: చక్రాయపేట మండలం శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానము గండి క్షేత్రము వైయస్సార్ కడప జిల్లా దేవస్థానము నందు ప్రతిరోజు జరుగు నిత్య అన్నదానమునకు ప్రొద్దుటూరు వాస్తవ్యులు , పంజగల. రామాంజనేయులు, వీరి ధర్మపత్ని, కాంతమ్మ , అన్నదానమునకు, 1,00000, రూపాయలు విరాళము ఇచ్చి ఉన్నారు వీరికి ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, శ్రీ స్వామివారి దర్శనము చేయించి తీర్థ ప్రసాదములు ఇవ్వడము జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

## తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాల

# ప్రతీక సంక్రాంతి పండుగ

### సంక్రాంతి శుభాకాంక్షలు

### తెలిపిన ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 13: తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాల ప్రతీక అయినటువంటి సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు వైఎస్ఆర్సిపి కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ అందరి కుటుంబాల్లో భోగభాగ్యాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ తెలుగువారి సాంప్రదాయాలకు ప్రతీక గా నిలిచినటువంటి సంక్రాంతి పండుగ ప్రతి ఇంట ఆనందంగా జరుపుకోవాలని తెలుగు వారందరికీ భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సూగూరుఅభయ ఆంజనేయ స్వామి,విగ్రహ పనులు

## పరిశీలించిన,అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ.



హిందూపురం(కదిలించే వార్త) జనవరి 13: సూగూరు శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ పనులు పరిశీలించిన. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అలాగే .26వ తేదీ ప్రధాని చేతులు మీదుగా అవార్డు అందుకుంటున్న విగ్రహ .శిల్పి అశోక్ గుడియార్ వారికి సత్కరిస్తూ శుభాకాంక్షలు తెలిపిన .ఎంపీ గారు అలాగే దృఢ సంకల్పంతో నిలబడి విగ్రహం కోసం పనిచేస్తున్న ట్రస్ట్ బోర్డు చైర్మన్. వై సి చంద్రశేఖర్ కి శాలువతో సత్కరిస్తూ శుభాకాంక్షలు తెలిపిన .ఎంపీ మా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ వైస్. చైర్మన్ రాయల్ గోపాల్ కమిటీ. సభ్యులు.గాన. కిషోర్ భక్తాదులు .శివ. హనుమంతు ఇతరులు సభ్యులు పాల్గొన్నారు



# మెరుగైన సేవలు అందించాలి

## బుక్కరాయసముద్రం - 4 గ్రామ సచివాలయాన్ని, మండల పోలీస్ స్టేషన్ ని తనిఖీ చేసిన ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్




అనంతపురం, (కదిలించే వార్త) జనవరి 13: గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి ఆదేశించారు. సోమవారం సాయంత్రం బుక్కరాయసముద్రం - 4 గ్రామ సచివాలయాన్ని, మండల పోలీస్ స్టేషన్ ని ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, తదితరులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బుక్కరాయసముద్రం మండల పోలీస్ స్టేషన్ లో వర్షం నీటిని ఒడిసి పట్టేందుకు ఏర్పాటుచేసిన ఇంకుడు గుంతను వారు పరిశీలించారు. అనంతరం బుక్కరాయసముద్రం - 4 గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సచివాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సచివాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చూసుకోవాలన్నారు. సచివాలయంలో ఎంత మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు, రిజిస్టర్ ల మెయింటెనెన్స్, తదితర వివరాలు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, తహసీల్దార్ పుణ్యవతి, సిఐ కరుణాకర్, ఎంపిడిఓ సాల్మన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## భగవంతుడి మనసు గెలిచిన భక్తురాలు ప్రేమ కథ భోగి



కసాపురం (కదిలించే వార్త) జనవరి 13: స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీశ్రీశ్రీ గోదాదేవి రంగనాథుల కళ్యాణ మహోత్సవం వైష్ణవ ఆలయాల్లో జరిగే కళ్యాణ వేడుకల్లో తిలకించేందుకు రెండు కళ్ళు సరిపోవు శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో వైభవంగా జరిగినది ఉభయ దారులైన గాది కృష్ణవేణి ఉమా శంకర్ వారిదంపతులు ఆలయ ధర్మకర్త తలారి శకుంతలమ్మ పరుశురాముడు దంపతుల చేతుల మీదుగా ఆలయ అర్చకులు నందకిషోర్ రాకేష్ చెన్నకేశవ స్వామి నేతృత్వంలో ధనుర్మాసంలో చివరి రోజు ఎంతో విశేషమైనటువంటి రోజు సీతమ్మ కానీ పద్మావతి అమ్మవారు కానీ భగవంతుని తన వంటి కదలే రూపంలోనే వివాహమాడారు వారి అవతారాల్లో కానీ గోదాదేవి మానవ కన్యగా ఉంటూ విగ్రహ స్వరూపుడైన శ్రీ రంగనాథుని వివాహమాడింది గోదాదేవి కళ్యాణం తన ఆదరణ విగ్రహ స్వరూపమైన భగవంతుని కదిలేటట్టు చేసుకుంది అదే అమ్మవారి యొక్క గొప్పతనం మన ఎదురు గుండా కనిపించే విగ్రహాన్ని అదే దైవమని విశ్వసించే మనం చెప్పినట్లుగా మన పిలిచినట్లుగా అది కదిలేలా చేసుకున్న ఆండాలు తల్లి నిరూపించింది 110 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పౌర్ణమి రోజున దేవస్థానంలో ఇంతటి పవిత్రమైన కళ్యాణం జరగడం భక్తులు అందరూ ఆనంద ఉత్సవాల్లో అంగరంగ వైభవంగా కమనీయంగా జరిగినది వైకుంఠ ఏకాదశి సేవకు వచ్చిన గరుడ సేన జనార్ధన్ మంజు సత్య వారి మిత్ర బృందానికి అక్షయపాత్ర శాలువాతో సన్మానించడం జరిగినది.





# సంక్రాంతి పండుగ ప్రతి ఇంట భోగభాగ్యాలు నింపాలి

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి



పులివెందుల,(కదిలించే వార్త) జనవరి 13: తెలుగు రాష్ట్రంలో సాంప్రదాయాలకు నిలయమైనటువంటి సంక్రాంతి పండుగ ప్రతి ఇంట ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోందని తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సంతోషంగా సంక్రాంతి పండుగ నిర్వహించుకోవాలని ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని, ప్రతి ఇంట సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో బాగుండాలని భగవంతుని వేడుకోవడం జరుగుతుందని తెలియజేస్తూ భోగి మకర సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాగ్రత్తలు తీసుకుంటే

# రోడ్డు ప్రమాదాలు నియంత్రించవచ్చు

### జిల్లా ఎస్పీ జగదీష్

అనంతపురం (కదిలించే వార్త) జనవరి 13: రోడ్డు భద్రతా నియమాలు పాటించడం.. స్వీయ జాగ్రత్తలు తీసుకోవడం వల్ల దాదాపుగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించ వచ్చని జిల్లా ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు. హెల్మెట్/ సీటుబెల్టు ధరించడంతో పాటు త్రిబుల్ రైడింగ్, ఓవర్లోడింగ్, డ్రంకన్ డ్రైవ్, తదితర ఉల్లంఘనలకు దూరంగా ఉండాలన్నారు.

### గత వారం రోజుల్లో జిల్లా పోలీసుల ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వివరాలు



జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది గత వారం రోజులలో పేకాట, మట్కా, తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకున్నారు. మట్కాకు సంబంధించి 5 కేసులు నమోదు చేసి 15 మందిని అరెస్టు చేశారు. వీరి నుండీ రూ. 1,39,400/- ల నగదు స్వాధీనం చేసుకున్నారు. పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి 02 కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో 22 మందిని అరెస్టు చేసి రూ. 44,260/- నగదు సీజ్ చేశారు. హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 2,881 కేసులు నమోదు చేశారు. రూ. 5,91,855/- లు ఫైన్స్ వేశారు బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 293 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 69 కేసులు నమోదు చేశారు మాదక ద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాలు, మహిళా రక్షణ చట్టాలు, భద్రత, రోడ్డు సేఫ్టీ, తదితర అంశాలపై జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఆటోల ఓవర్లోడింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్డు ప్రమాదాల నియంత్రణపై అప్రమత్తం చేశారు. విజిబుల్ పోలీసింగ్ లో వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు నిర్వహించారు జిల్లా ఎస్పీ ఆదేశాలతో రాత్రి వేళ జిల్లాలో కొనసాగుతోన్న గస్తీ.బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద పటిష్ట భద్రత చేపట్టిన పోలీసులు.

# సంబరాల సంక్రాంతి

### ఇంటింటా పిండివంటల ఘుమఘుమలు

### - నేడు భోగి పండుగ.. రేపు సంక్రాంతి


### - ఊరూవాడా నెలకొన్న సందడి



పులివెందుల- తొండూరు (కదిలించే వార్త) జనవరి 13: పల్లెలు,పట్టణాలకు సంక్రాంతి పండుగ శోభ వచ్చేసింది. ఊరువాడ పండుగ సందడి మొదలైంది. ఇంటింటా పిండివంటలు ఘుమఘుమలు ఆహా అనిపిస్తున్నాయి. సకినాలు, అరెసలు, లడ్డూలు వంటి రకరకాల పిండివంటల తయారీలో మహిళలు బిజీబిజీగా ఉన్నారు. ఊరువాడ భోగి, సంక్రాంతి కనుమ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఆదివారం భోగి పండుగను జరుపుకోనున్నారు. దీంతో మార్కెట్లు రద్దీగా మారా యి. రంగులు, గరిక, పేడ, రేగుపండ్లు కొనుగోలు చేస్తున్నారు. మూడు రోజుల పాటు సంబురం గంగిరెద్దుల విన్యాసాలు, రంగురంగుల ముగ్గుల లోగిళ్లు, గొబ్బెమ్మలు, భోగి పళ్లు, పిండి వంటలు, పతంగులు, భోగిమంటల సంబురం సంక్రాంతి. మొదటి రోజు భోగి, రెండో రోజు మకర సంక్రాంతి, మూడో రోజు కనుమ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకుంటారు. సంవత్సరాన్ని రెండు ఆయనములుగా మనం విభజించుకుంటున్నాం. కటక సంక్రమణం నుంచి మకర సంక్రమణం వరకు దక్షిణాయనంగా, మకర సంక్రమణం నుంచి కటక సంక్రమణం వరకు ఉత్తరాయణంగా పరిగణిస్తారు. ఉత్తరాయణం దేవతా పూజకు, దక్షిణాయనం పితృదేవతారాధనకు ప్రధానం. ఉత్తరాయణం ప్రారంభమయ్యే మకర సంక్రాంతి నుంచి ప్రకృతి రమణీయంగా ఉంటుంది. పాడి పంటలు సమృద్ధిగా ఇళ్లకు చేరుకుంటాయి. పశు పక్ష్యాదులు ఆనందంగా కనిపిస్తాయి. మూడు రోజుల పండుగలలో మొదటి రోజు కట్టెలను, పిడకలను కాల్చి భోగి మంట వేస్తారు. ఈ మంటలో మనలోని అసూయ, ద్వేషాన్ని వేసి, వెలుతురు అనే జ్ఞానాన్ని పొందాలనేది ఇందులో తాత్వికాంశం. సాయంత్రం వేళ చిన్న పిల్లలకు భోగిపళ్లు పోస్తారు. రెండో రోజు మకర సంక్రాంతి పర్వదినం. గృహస్థులు మకర సంక్రాంతి రోజున ఇంటి మధ్య చుట్టూ నాలుగు పిడతలను, మధ్యలో ఒక పిడత,చిన్న కుండ పెట్టి,అందులో ఆవు పాలు పోసి పొంగే దాకా కింద ఆవు పిడకలతో మండిస్తారు. పాలు పొంగినట్టు సిరి సంపదలు పొంగిపొర్లాలని ధాన్యలక్ష్మిని ప్రార్థిస్తారు. మూడో రోజు కనుమ పండుగ నాడు మహిళలు పసుపు బొట్టు పంపిణీ చేసుకుంటారు. రంగవల్లులు.. గొబ్బెమ్మలు సంక్రాంతి అంటే ఇళ్ల వాకిళ్లల్లో రంగురంగుల ముగ్గులు సరికొత్త అందాన్ని తెచ్చిపెడుతాయి. గృహిణులు,యువతులు ముగ్గులు వేయడానికి పోటీపడతారు. ముగ్గుల మధ్యలో పెట్టే గొబ్బెమ్మలు ప్రత్యేకం. గొబ్బెమ్మలను పేడతో తయారు చేసి వాటిని పసుపు,కుంకుమ,గరిక,పిండి పూతలతో అలంకరిస్తారు. ముగ్గుల మధ్య ఉంచి పువ్వులు, నవ ధాన్యాలు,రేగు పండ్లను వేస్తారు.


# సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట సంక్రాంతి

## నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బీటెక్ రవి



పులివెందుల **(కదిలించే వార్త) జనవరి 13:** సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ సంక్రాంతి అని పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రతిబింబేలా గంగిరెద్దుల ముగ్గులు, హరిదాసుల కథలు, చెరుకు గడలు, పాలపొంగులు, గాలిపటాలతో కూడిన అందమైన ముగ్గులు మహిళల ఆత్మగౌరవ పండుగ సంక్రాంతి పండుగ అని , చేతికందిన పంటలు ఇంటికి చేరిన వేళ ..సిరి సంపాదాలతో కళ కళలాడే పండుగే మకర సంక్రాంతి అన్నారు. పిల్లల గాలిపటాలు, మహిళల రంగువల్లులు, పశువుల పండగను ఘనంగా నిర్వహించడం జరుగుతోందని తెలియజేస్తూ పులివెందుల నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరికి భోగి సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు

# సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు








**(కదిలించే వార్త) జనవరి 13:** ఆత్మీయులు, స్నేహితుల పిలుపు మేరకు పశ్చిమగోదావరి జిల్లాలో సంక్రాంతి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు క్షత్రియ ఆత్మీయ సమ్మేళనం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు చిన్నారులకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు గోదావరి జిల్లాలో సంక్రాంతి సంబరాలు పాల్గొనడం ఆనందంగా ఉందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారిని ఘనంగా సత్కరించిన క్షత్రియ ఆత్మీయ సమ్మేళనం నిర్వాహకులు

# మకరసంక్రాంతి, పార్వేట ఉత్సవము

## మకర సంక్రాంతి పండుగ శ్రీస్వామి వారి పార్వేట ఉత్సవము

కదిరి పట్టణం,**(కదిలించే వార్త) జనవరి 13:** ప్రహ్లద సమేత స్వయంభూగా వేలశియున్న శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానము కదిరి పట్టణము, శ్రీ సత్యసాయి జిల్లా., ఆంధ్రప్రదేశ్ ఫోన్ నెం: 08494 మకర సంక్రాంతి పండుగ సందర్భముగా శ్రీస్వామి వారి పార్వేట ఉత్సవమును 15.01.2025 వతేదిన బుధవారము అత్యంత వైభముగా జరుగును..

### మకరసంక్రాంతి / పార్వేట ఉత్సవము



మకర సంక్రాంతి పండుగ పురస్కరించుకొని కనుమ రోజు పార్వేట ఉత్సవము జరుగు. 15.01.2025 వతేది బుధవారము ఉదయము శ్రీస్వామి వారికి ప్రధాన అలయములో అభిషేకములు నివేదిన జరిపి శ్రీవారిని పార్వేట ఉత్సవము కొరకు ఆలయము నుండి 5 కి.మీ. దూరములో గల చెంచులక్ష్మీదేవి సమేతముగా వేలశియున్న శ్రీ కొండల లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానమునకు గిరి ప్రదక్షణముగా వెళ్ళి అక్కడ శ్రీస్వామి వారికి అస్థాన పూజల, నివేదిన కార్యక్రమములు పూర్తి అయిన తదుపరి శ్రీస్వామి వారి పల్లికి అక్కడ నుండి పాలపొంగిలి మండపము వద్దకు చెరుకొనేదరు. అక్కడ శ్రీస్వామి వారి కాపులు అయిన గొల్లవారు తెచ్చిన నూతన మట్టి కుండలలో పాలును పొగించి సదరు పాలును శ్రీస్వామి వారికి నివేద్యము సమర్పించిన తదపరి అస్థానము పుజాలు, ప్రసాద వితరణ చేయుదరు. పాల పొంగళి మండపము నుండి శ్రీస్వామి పల్లికి పార్వేట మండపము వద్దకు చేరును అక్కడ అస్థాన పూజలు అనంతరము పార్వేట ఉత్సవము (కుందేలు వదులుట) జరుగును. అనంతరము శ్రీస్వామి వారు శమీమంటపము చేరి అక్కడ అస్థాన పూజల అనంతరము విశేష పుష్పాలంకరణలతో శ్రీస్వామి వారు అశ్వవాహనము మీద గ్రామోత్సవముగా తీరువీధులు ఉత్సవము జరుగును. తదుపరి ఆలయము ముందుభాగమున తూర్పు రాజగోపురము వద్ద స్వామి వారు చోరసంవాదము కథ వివరణచేయుట తదుపరి స్వామి వారు ఆలయమున ప్రవేశించెదరు..

# మా ఇసుక.. మా ఇష్టం

'ఆ ఇసుకా మాదే.. ఆ కుప్పలూ మావే'.. అంటూ ఇసుకాసురులు బరి తెగిస్తున్నారు. జిల్లాలోని వంశధార, నాగావళి నదుల్లో ఇసుక ర్యాంపులను ప్రభుత్వం గుర్తించింది. కొన్నిచోట్ల ర్యాంపులకు అనుమతులిచ్చి.. నిబంధనలు విధించింది. కానీ 'మా ఇసుక.. మా ప్రాంతం.. మేమే నాయకులం.. మాకు మాత్రమే హక్కు ఉంది' అంటూ అధికారపార్టీకి చెందిన బడా, చోటా నేతలు, వారి అనుచరులు పెత్తనం చెలాయిస్తూ ఇసుక అక్రమ తవ్వకాలు సాగిస్తున్నారు. విశాఖపట్నానికి లారీల్లో ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. కలెక్టర్ హెచ్చరికలను సైతం బేఖాతరు చేస్తున్నారు. శ్రీకాకుళం, : జిల్లాలో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. తమ ప్రాంతంలో ఇసుక.. తమ ఇష్టం అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కి ఇసుకను అక్రమంగా తరలించుకుపోతున్నారు. అధికారిక ర్యాంపుల్లో ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకే తవ్వకాలు చేపట్టాలనే నిబంధన ఉంది. కానీ, రాత్రిళ్లు యంత్రాలతో వచ్చి ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపట్టి విశాఖ, ఒడిశా వంటి ప్రాంతాలకు రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. కొత్తూరు, హిరమండలం, ఎచ్చెర్ల, ఆమదాలవలస, సరుబుజ్జిలి మండలాల్లో ఇసుక దందా హెచ్చుమీరింది. ఓ నియోజకవర్గంలో అయితే.. అధికార పార్టీ నేత కూడా అదుపు చేయలేని పరిస్థితి నెలకొంది. మరికొన్ని చోట్ల అధికారపార్టీ నేతల అనుచరులే దర్జాగా ఇసుకను విక్రయిస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారు. అన్ని రీచ్‌ల్లో చినబాబులు.. పెదబాబుల పేర్లు మార్మోగుతున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.

### కొత్తూరు, హిరమండలంలో..

జిల్లాలో అత్యధికంగా ఇసుక నిల్వలు కలిగిన నియోజకవర్గం పాతపట్నం. ఈ నియోజకవర్గంలోని కొత్తూరు, హిరమండలం మండలాల గుండా వంశధార ప్రవహిస్తుంటుంది. ఇది ఇసుకాసురులకు కలిసి వచ్చింది. కొత్తూరు మండలంలోని నివగాం, ఆకులతంపరలో ఇసుక ర్యాంపులను అధికారికంగా నిర్వహిస్తున్నారు. ఇక్కడ రాత్రివేళ తవ్వకాలు నిషేధం. కానీ, ఈ నిబంధన అమలు కావడం లేదు. రాత్రి వేళ ఇసుక తవ్వకాలు చేపట్టి సమీపంలోని ఒడిశా రాష్ట్రం పర్లాఖిమిడి మండలానికి చెందిన పొన్నుటూరు, గారబంద, గోసాని గ్రామాల సరిహద్దులకు ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. అక్కడ భారీగా కుప్పలు వేసి ప్రతిరోజూ అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. అలాగే, హిరమండలంలోని అంబావిల్లి, భగీరథపురంలో ఇసుక అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. ఇక్కడ నుంచి లారీల్లో ఒడిశాకు తరలించి విక్రయిస్తున్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ పలుమార్లు ఇసుక వాహనాలను పట్టించారు. అయినా అక్రమ తవ్వకాలు మాత్రం ఆగడం లేదు.

### నాగావళి నుంచి అడ్డదారిలో..

ఎచ్చెర్ల మండలంలోని తమ్మినాయుడుపేట, పొన్నాడ, బొంతలకోడూరు, తోటపాలెం, ముద్దాడపేట వద్ద నాగావళి నదీ తీరంలో ఇసుక నిల్వలు భారీగా ఉన్నాయి. తమ్మినాయుడుపేట వద్ద రాత్రివేళల్లో తవ్వకాలు చేపట్టి ట్రాక్టర్లతో మరోచోటకు తరలించి నిల్వ చేస్తున్నారు. అక్కడి నుంచి లారీల్లో విశాఖకు తరలించి అమ్ముకుంటున్నారు. అదేవిధంగా పొన్నాడ, బొంతలకోడూరు, తోటపాలెం నుంచి కూడా ఇసుక అక్రమంగా తరలిపోతుంది. ట్రాక్టర్ల ద్వారా అడ్డదారుల్లో రణస్థలం మండలం కోష్ఠ వరకు చేరుస్తున్నారు. అక్కడనుంచి హైవే మీదకు వచ్చి విజయనగరం జిల్లాలోకి వెళ్లిపోతున్నారు. ఇది నిత్యకృత్యమైపోయింది. ఇందులో అధికార పార్టీ అనుచరులతో పాటు వైసీపీకి చెందినవారు కూడా ఉన్నారు.

### కలెక్టర్ తనిఖీ చేసినా మారలే..

సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం ర్యాంపు నుంచి రాత్రివేళల్లో ఇసుక తవ్వకాలు చేపట్టి విశాఖపట్నం, తదితర ప్రాంతాలకు తరలించుకుపోతున్నారు. ఇటీవల ఈ ర్యాంపును కలెక్టర్ తనిఖీ చేశారు. ర్యాంపులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఏడు లారీలను స్వాధీనం చేసుకున్నారు. అయితే, అదేరోజు ఇసుకాసురులు పురుషోత్తపురం ర్యాంపు నుంచి బిల్లులు ట్యాంపరింగ్ చేసి ఎంచక్కా విశాఖకు వాహనాలను తరలించుకుపోయారు. అలాగే ఆమదాలవలస మండలం చవ్వాకులపేట, రావాడపేట, చిట్టివలస, నిమ్మతొర్లాడ, కొత్తవలస, దూసి, తోటాడ ప్రాంతాల్లో కూడా యథేచ్ఛగా ఇసుక దందా సాగుతుంది. సమీప తోటల్లో ఇసుకను నిల్వ చేసి బయటకు విక్రయించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి.

**-స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి.**

**-ఎస్ నాగేంద్ర కుమార్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్.**



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 13:** పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని జిల్లా వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం అంగన్వాడి, ఆశ ,మధ్యాహ్నం భోజనం , గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులు, హమాలి, ఆటో, భవన నిర్మాణ కార్మికులు, తోపుడు బండ్లు తదితర రంగాల కార్మికులు పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ బిల్లులు వ్యతిరేకిస్తూ భోగి మంటలలో దగ్ధం చేశారు. అనంతపురం అంబేద్కర్ నగర్లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ భోగి మంటలలో విద్యుత్ బిల్లులు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వాలు మారుతున్న వాటి విధానాలలో ఎటువంటి మార్పు లేదని విమర్శించారు. కార్పొరేట్లకు రాయితీలు కల్పించి ప్రజలపై విద్యుత్ భారాలు మోయడం అమానుషమని మండిపడ్డారు. కావున ఇకనైనా పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని, ట్రూ ఆఫ్ చార్జీల విధానాన్ని ఉపసంహరించుకోవాలని, స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పేదరికం లేని సమాజమే కూటమి ప్రభుత్వ నినాదం.. విధానం.. లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. ఈ సంక్రాంతి సందర్భంగా పేదల జీవితాల్ని మార్చే పీ4 (ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యం) కార్యక్రమం ద్వారా 'ఆరోగ్య, ఆనంద, అభివృద్ధి ఆంధ్రప్రదేశ్' సాధనకు 'నేను సైతం' అని ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకోవాలని పిలుపు లో ప్రభుత్వం బాధ్యత ఎక్కడ అని ప్రశ్నించారు. స్వాతంత్రం వచ్చి నేటికి 78 సంవత్సరాల గడుస్తున్నా. పేదరికం గురించి మాట్లాడడం తమ అధికారం కోసం పాలకవర్గాలు శాశ్విత రాజకీయ నినాదంగా మారిపోయింది . పేదరిక నిర్మూలనే పీ4 లక్ష్యమని స్పష్టం చేయడం వెనక కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే ప్రజల ప్రయోజనం ఏమీ లేదు. ప్రజల సహకారంతో ఈ లక్ష్యాన్ని చేరుకుందామని, జన్మభూమి స్ఫూర్తితో భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రజలు, దేశ, విదేశాల్లో ఉన్నతస్థానాల్లో స్థిరపడ్డ ప్రవాసాంధ్రుల్ని కోరడం వెనక ఎవరి ప్రయోజనం కోసం ముఖ్యమంత్రి గారు చెప్పాలి. ఆదివారం ఆయన పీ4 విధానపత్రాన్ని ఎక్స్ వేదికగా విడుదల చేశారు. ఒక పోర్టల్ ఏర్పాటుచేసి 30 రోజుల పాటు దీనిపై ప్రజల నుంచి సలహాలు, సూచనలు, ఆలోచనలు పరిగణలోకి తీసుకుంటామని ముఖ్యమంత్రి గారు చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తుంది అన్నారు. ఉద్యోగ కార్మికులకు నెల నెల వేతనాలు ఇవ్వలేని పరిస్థితి, హక్కులు హరించి వేస్తున్నారు. గత ప్రభుత్వ విధానాలే కూటమి ప్రభుత్వం విధానాలుగా మారిపోయినాయి. నిత్యం ఆదానిలాంటి అవినీతి కార్పోరేట్ల కోసం జపంజయడమే తప్ప ప్రజల ప్రయోజనం ఎక్కడా కనపడలేదు. స్వయంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ గణాంకాల ప్రకారం నేటికీ రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో లక్షల కుటుంబాలు కడు పేదరికంలోనే ఉన్నాయి. విద్య, వైద్యం, పోషకాహారం, తాగునీరు లాంటి కనీస అవసరాలూ తీరట్లేదు. వారికి చదువు, ఉపాధి, నైపుణ్యం కోసం పాలకవర్గాలు స్వాతంత్రం అనంతరం నేటికీ ఇలాంటి మాటలే ప్రజల కోసమే దేశం కోసమే 165 లక్షల కోట్లు అప్పు చేసినట్లు గణాంకాలు చెప్తున్నారు. ఎవరు ప్రయోజనాల కోసం చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి పేదరికం ఉందని ఇంకా ఎంతకాలం మాటలతో కడుపు నింపుతారు. పేదల జీవితాలపై పాలకవర్గాలు నీటి మీద రాతలు రాస్తున్నారు. రోజురోజుకు పేదల జీవితాలు భారంగా మారిపోతున్నాయి. ఇప్పటికైనా చిత్తశుద్ధితో పాలకవర్గాలు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన అందించాలని కోరారు మూలుగే నక్కపై తాటికాయపడ్డ చందంగా విద్యుత్ బిల్లులు పెంచడం మరింత భారం అన్నారు. తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో మరో విద్యుత్ పోరాటం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గోపాల్, ముత్తుజా , వెంకటనారాయణ ,ఏటీఎం నాగరాజు, ఎన్టీఆర్ శ్రీనివాసులు, ఏర్రి స్వామి తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు పాలనతో సంక్షేమ స్వర్ణాంధ్ర ఆవిర్భావం.

**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.**

**-పెనుకొండలో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు.**







పెనుకొండ, **(కదిలించే వార్త) జనవరి 13:** సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ సంక్షేమ స్వర్ణాంధ్రగా ఆవిర్భవిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం జరిగిన సంక్రాంతి సంబరాల్లో మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో జరిగాయి.అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ఒకవైపు సంక్షేమం అమలు చేస్తూనే మరోవైపు సంపద సృష్టికి అనేక పరిశ్రమలను సీఎం చంద్రబాబు తీసుకొస్తున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో రైతులు సహా అన్ని వర్గాల ప్రజల్లోనూ ఆనందం నెలకొందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ సంక్షేమ స్వర్ణాంధ్రగా ఆవిర్భవిస్తోందన్నారు. ఓ ప్రశ్నకు మంత్రి సవిత సమాధానమిస్తూ, పనికిరాని వస్తువులను భోగి మంటల్లో వేయడం సాంప్రదాయమని, ఇప్పటికే ప్రజలు కొన్నింటిని మంటల్లో పడేశారని పరోక్షంగా వైసీపీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

### నమ్మకం నిలబెట్టుకునేలా పాలన

అంతకుముందు నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన సాగిస్తున్నామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినవిధంగా మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. తల్లికి వందనం పథకం కూడా అమలు చేయబోతున్నామన్నారు. రైతులకు అన్నివిధాలా మేలు కలిగేలా పాలన సాగిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం రాగానే రాష్ట్ర ప్రభుత్వం తరపున వాటా సాయం అందజేయనున్నట్లు తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ కింద త్వరలో పరికరాలు పంపిణీ చేయనున్నామని మంత్రి తెలిపారు. రెవెన్యూ సదస్సులు, పొలం పిలుస్తోంది, పల్లె పండుగ పేరుతో రాష్ట్రంలో వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.





### ఘనంగా సంక్రాంతి సంబరాలు

జూనియర్ కళాశాల మైదానం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో నియోజక వర్గానికి చెందిన వేలాది మంది మహిళలు, యువకులు ఉత్సాహం పాల్గొన్నారు. ముగ్గుల పోటీలు నిర్వహించారు. నాయకుల మధ్య టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు. కోడిపందెలు, పొట్టేళ్ల తో పోటీలు, గాలిపతాలు వేగరవేయడం హరిదాసు కథలు, వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన మొదటి బహుమతికి 10000 రెండో బహుమతికి 5000 మూడో బహుమతికి 3000 తో పాటు ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు ప్రదానం చేశారు. మహిళలు వేసిన ప్రతి ముగ్గునూ మంత్రి పరిశీలించి, అభినందలు తెలిపారు. మంత్రి సవిత స్వయంగా ఎద్దుల బండి నడిపారు. పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేనకు చెందిన నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తాడిపత్రి పరిధిలో ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి

**ఐ.ఏ.ఎస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ విస్తృత పర్యటన.**

**-తాడిపత్రిలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని, శ్రీ చింతల వెంకటరమణ స్వామి వారిని దర్శించుకున్న ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, జిల్లా కలెక్టర్.**

**-తాడిపత్రి మున్సిపల్ కార్యాలయం తనిఖీ.. చుక్కలూరు వద్దనున్న సిద్ధార్థ కోల్డ్ స్టోరేజ్ పరిశీలన..**

**-పుట్లూరు మండలం ఏ.కొండాపురం గ్రామం వద్ద దానిమ్మ తోటలను, చామంతి తోటలను పరిశీలించిన ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, జిల్లా కలెక్టర్..**





అనంతపురం,**(కదిలించే వార్త) జనవరి 13:** తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి ఐ.ఏ.ఎస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ విస్తృతంగా పర్యటించారు. సోమవారం తాడిపత్రి పట్టణంలోని ప్రాచీన ఆలయమైన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి ఐ.ఏ.ఎస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, తదితరులు సందర్శించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికగా, అనంతరం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి వారికి ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాడిపత్రి పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవాలయంలో స్వామి వారిని ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత, చరిత్ర గురించి వారికి ఆలయ అర్చకులు తెలియజేసి, తీర్థప్రసాదాలు అందించారు. ఆ తరువాత తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని వారు తనిఖీ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ జెసి.ప్రభాకర్ రెడ్డి, తదితరులతో పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదనంతరం తాడిపత్రి మండలంలోని చుక్కలూరు గ్రామం వద్దనున్న సిద్ధార్థ కోల్డ్ స్టోరేజ్ ని వారు పరిశీలించారు. కోల్డ్ స్టోరేజ్ లో ఫ్రూట్ కేర్ యాక్టివిటీ జరుగుతుండడంతో రైతులకు కంపెనీ ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తోంది, బనానా హార్వెస్టింగ్, ప్రీ కూలింగ్ యూనిట్ లో స్టోరేజ్, ఎగుమతికి సంబంధించి, లాజిస్టిక్స్, తదితర వివరాలు వారు అడిగి తెలుసుకున్నారు. అటు తరువాత పుట్లూరు మండలం ఏ.కొండాపురం గ్రామం వద్ద దానిమ్మ తోటలను ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా దానిమ్మ పంట సాగు, డ్రిప్ సౌకర్యం, ఎంత ఖర్చయింది, ఎంత ఖాళీతో చెట్లను నాటుకున్నారు, ఖర్చు, ఆదాయం, తదితర వివరాలను రైతులతో ఆరా తీశారు. రైతు పద్మావతికి చెందిన దానిమ్మ తోటలో కుమారుడు మోహన్ దానిమ్మ పంట సాగు, ఇతర వివరాలను వారికి తెలియజేశారు. అనంతరం ఏ.కొండాపురం వద్ద చామంతి తోటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ పంట సాగు, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ముచ్చుకోట గ్రామం వద్ద బనానా ప్యాకింగ్, ఎగుమతి, గ్రేడింగ్, వాషింగ్ చేసే యూనిట్ ని తనిఖీ చేసి పలు వివరాలు రైతులతో ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీడీ రఘునాథరెడ్డి, ఉద్యాన శాఖ అధికారి పల్లవి, తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సామాన్యులపై పోలీసుల జులుమా.

**బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోండి.**

**నగర మేయర్ మహమ్మద్ వసీం**



అనంతపురం, **(కదిలించే వార్త) జనవరి 13:** సామాన్యులపై పోలీసుల జులుం ప్రదర్శించి అకారణంగా దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని నగర డిఎస్పీ శ్రీనివాస్ కు నగర మేయర్ మహమ్మద్ వసీం ఫిర్యాదు చేశారు. నగరంలోని ఆర్టిఓ కార్యాలయం సమీపంలో ఉండే సాఫ్ట్వేర్ ఉద్యోగి ఇంతియాజ్ అహ్మద్ టూ టౌన్ కానిస్టేబుల్ హోం గార్డ్ తో కలసి విచక్షణ రహితంగా దాడి చేయడమే కాకుండా భాదితునిపైనే కేసు నమోదు చేయడంతో సోమవారం నగర డిఎస్పీ శ్రీనివాస్ ను మేయర్ మహమ్మద్ వసీం మైనార్టీ నాయకులతో కలసి వెళ్లి ఘటనకు దారి తీసిన పరిస్థితులను వివరించడంతో పాటు దాడి ఘటన వీడియోలను అందించి బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ తన నివాసంలో జరిగిన చోరీ ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది అని అడిగిన సాఫ్ట్వేర్ ఉద్యోగి ఇంతియాజ్ అహ్మద్ ను విచక్షణ రహితంగా చావబాదడం ఎంత వరకు సమంజసమన్నారు.ఇటీవల కాలంలో నగరంలో సామాన్యులపై పోలీసుల దాడులు అధికమయ్యాయని ఆరోపించారు.ఒక లాయర్ పోలీస్ స్టేషన్ లోనే అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం, టవర్ క్లాక్ వద్ద ట్రాఫిక్ పోలీసులు యువకుడిపై బూటు కాళ్లతో తన్నడం వంటి ఘటనలు మరవకనే సాఫ్ట్వేర్ ఉద్యోగిపై దాడి ఘటన జరిగిందని ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. మేయర్ వెంట వైసీపీ మైనార్టీ జిల్లా అధ్యకులు సైపుల్లా బేగ్,మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్,కార్పొరేటర్లు రహంతుల్లా,కమల్ భూషణ్,జిల్లా సెక్రటరీ ఆర్గనైజషల్ ఖాజా,నాయకులు దాదు,కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

### పుస్తకం చూసి నాలిక కరుచుకున్నాను!

తల్లావజల పతంజలిశాస్త్రి

చేరాతలు సంచలనం కలిగిస్తున్నప్పుడు మిత్రులు చేకూరి రామారావు గారు, స్నేహభావంతో అనుకుంటాను 'గుండె గోదావరి' మీద ఒక వారం రాశారు. తరవాత ఎప్పుడో ఒకాయన అందులో కొన్ని కవితలను ఇంగ్లీషులోకి అనువదించారు. నాకు నచ్చక ముందుకి వెళ్లనివ్వలేదు. నాకు అప్పటికే నా పుస్తకం మీద ఆసక్తి పోయింది. కొంచె అటూ ఇటూగా నా కవితల పుస్తకం బారిస్టరు పార్వతీశం టోపీలా తయారైంది. నిజానికి నేను అచ్చులో చూసుకున్న నా మొదటి పుస్తకం ఒక నాటిక. 197380 మధ్య లెక్కలేనన్ని ప్రదర్శనలు, పురస్కారాల తరువాత జాతీయ నాటకంగా 14 భాషల్లో ఆకాశవాణిలో లెక్కలేనన్నిసార్లు ప్రసారం అయింది. నా బాల్యమిత్రుడు, నటుడు వి.ఎస్. రామేశ్వరరావు కథ చెప్పగా, కూర్పు చేసి నాటకీకరించాను. అది టీవీ నాటకం అయిన తరువాత ఎవరో సినిమాగా తీశారు. నేను చూడలేదు. నాకు ఇప్పటికీ ఆ నాటిక చేసిన హడావుడి అర్థం కాలేదు. వచన రచయితలు చాలామందికి కవిత్వం అంటే ఇష్టం. 1963 ప్రాంతంలో నేను 'గాలిబ్ గీతాలు' కిక్కులో కొన్ని డజన్లు రాశాను. కానీ అప్పుడే నా కవిత ఏదో ఒక పత్రికలో వచ్చింది. 1971 నుంచీ చాలా కవిత్వం రాశాను. నేను కవిని కాదనే గ్రహింపు ఉండేది అప్పటికే. ఇప్పటికీ కథలు రాస్తున్నప్పుడు మధ్యలో, మార్జిన్లో గిలుకుతుంటాను. 2015లో అనుకుంటాను ఉగాది కవి సమ్మేళనానికి నన్ను ఆహ్వానించ డానికి ప్రభుత్వ అధికారి ఒకాయన ప్రయత్నించాడు. ధన్యవాదాలు చెప్పి నేను కవిని కాదు గనక రాలేనని చెప్పుకున్నాను. ఆయన సంతోషించి "పది నిముషాల కవిత్వం చదవ డానికి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్ అధికారుల చేత ఒత్తిడి చేయిస్తారు" అన్నాడు. 1990లో 'గుండె గోదావరి' పేరుతో నా కవితా సంకలనం అచ్చయింది. అవన్నీ అంతకుముందు ఎప్పుడో రాసుకున్నవి. ఆ కాయితాలు దొరికిన ప్పుడు ఒక పుస్తకంలో తిరగ రాసుకు న్నాను. అప్పట్లోనే 'మూగిదాని మానభంగం' అని వలసల మీద దీర్ఘ కవిత రాశాను. ఆ రోజుల్లో నెలలో సగం పైగా హైదరాబాద్లో ఉండేవాడ్ని. ప్రసాద్ అనే బేంక్ మిత్రుడు ఒకసారి కవితల పుస్తకం చూసి "గురు గారూ, పుస్తకంగా వెయ్యండి సార్," అన్నాడు. ఆ విషబీజం వేరూని నాలుగైదు రోజుల తరవాత అచ్చుకి పంపించాను. అందులో అక్షర దోషాలు వగైరాలున్నాయి. తరువాత దిద్దుబాట్లు చేసుకోవచ్చనుకున్నాను. నేను హైదరాబాద్కు వచ్చేశాను. అప్పటికి సుల్తాన్పూర్ పారిశ్రామిక కాలుష్య సమస్యలో పీకల దాకా మునిగి ఉన్నాం. ఢిల్లీ వెళ్ల వేసే పనిలో ఉన్నాం. పుస్తకం తయారైందని తెలిసింది. మోహన్గారిని కలిసినప్పుడు ముఖచిత్రం గీసి ఇమ్మని అడిగేను. అతను నాలుగైదు రోజుల్లో బొమ్మ గీసి నేనుండే బంజారాహిల్స్కి శివాజీతో సహా తీసుకొచ్చాడు. పుస్తకం అచ్చుకాకముందు తీసుకోవలసిన జాగ్రత్తలలో ఒక్కటి కూడా పట్టించుకోలేదు, ఎందుకో తెలీదు. అచ్చు అయిన దగ్గర్నుంచీ సుల్తాన్పూరు గొడవల్లో మునిగిపోయాను. రాజమండ్రి వచ్చి పుస్తకం చూశాను. లోపల కొన్ని చదివి నాలిక బలంగా కరుచుకున్నాను. తెలుగు యూనివర్సిటీలో సాహిత్య సభలు జరిగేయి. మా అందరికీ మంచి కాలక్షేపంగా ఉండేది. పుస్తకం సభల సందర్భంగా ఆవిష్కరించాలనుకున్నాం. ఆచార్య జీవీ సుబ్రహ్మణ్యం గారు ప్రసంగించారు. మిత్రులు రామబ్రహ్మంగారు నడిపించారు. చాలామంది వచ్చేరు. యూనివర్సిటీ పని మీద వచ్చి సభని అలంకరించారు. చేరాతలు సంచలనం కలిగిస్తున్నప్పుడు మిత్రులు చేకూరి రామారావు గారు, స్నేహభావంతో అనుకుంటాను, 'గుండె గోదావరి' మీద ఒక వారం రాశారు. తరవాత ఎప్పుడో ఒకాయన అందులో కొన్ని కవితలను ఇంగ్లీషులోకి అనువదించారు. నాకు నచ్చక ముందుకి వెళ్లనివ్వలేదు. నాకు అప్పటికే నా పుస్తకం మీద ఆసక్తి పోయింది. మరుసటి ఏడాది 'వడ్ల చిలకలు' కథా సంపుటి వేశాను. కొంచె అటూ ఇటూగా నా కవితల పుస్తకం బారిస్టరు పార్వతీశం టోపీలా తయారైంది.

# భోగి పండగ రోజు ఇలా

సంక్రాంతి పండగను దక్షిణ భారత దేశంలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకొంటారు. ఈ పండగను భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమగా వరుసగా నాలుగు రోజుల పాటు జరుపుకొంటాము. మరి ముఖ్యంగా తెలుగు లోగిళల్లో ఈ పండగను పెద్ద పండగగా అభివర్ణిస్తారు. వాటిలో మొదటిగా వచ్చే పండగ.. భోగి. ఈ పండగ రోజు ఇంద్రుడు, వరుణుడిని ముఖ్యంగా పూజిస్తారు. ఇక దక్షిణాయన కాలంలో భూమికి సూర్యుడు దూరంగా ఉంటాడు. దీంతో ఉష్ణోగ్రతలు తగ్గడంతో.. చలి తీవ్రత పెరుగుతోంది. దాంతో చలి వాతావరణాన్ని తట్టుకోవడానికి.. ఈ బాధల నుంచి తప్పించుకోవడానికి దక్షిణాయనంలో పడిన కష్టాలు, బాధలను తట్టుకోవడానికి.. రానున్న ఉత్తరాయణ కాలంలో సుఖ సంతోషాలు కలగాలని ఈ భోగి రోజు మంటలు వేస్తారు. భోగి మంటల్లో పిడకలు వేస్తారు. అలాగే మామిడితోపాటు పలు ఔషధ చెట్ల కలపను సైతం మంటల్లో వేస్తారు. ఆవు నెయ్యితోపాటు ఆవు పిడకలు వేసి భోగి రోజు మంటలు వేస్తే.. శక్తివంతమైన గాలి వీస్తుందని పెద్దలు నమ్ముతారు. అలాగే అగ్ని దేవుడిని ఆరాధించడం.. వాయు దేవుడిని గౌరవించడం ఈ రోజునే జరుగుతోందని ప్రజలు విశ్వసిస్తారు. ఈ భోగి పండగ రోజే.. చిన్న పిల్లలకు భోగి పండ్లు పోస్తారు. అదే విధంగా చాలా మంది ఇళ్లలో బొమ్మల కొలువు ఏర్పాటు చేస్తారు. భోగి పండగ రోజు.. సాయంత్రం వేళ.. ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారు.



#### భోగి మంటల వెనుక కథే..

శాస్త్ర పురాణాల ప్రకారం.. ఒకానొక సమయంలో రురువు అనే రాక్షసుడు ఉండే వాడు. అతడు బ్రహ్మదేవుడి గురించి ఘోర తపస్సు చేశాడు. ఆతడి తపస్సుకు మెచ్చి బ్రహ్మదేవుడు ప్రత్యక్షమయ్యాడు. ఏ వరం కావాలో కోరుకోమని రాక్షసుడు రురువుని కోరాడు. తనకు మరణం లేకుండా వరం ఇవ్వమని అడిగాడు. అందుకు బ్రహ్మదేవుడు ఒప్పుకోలేదు. దీంతో ఎవరైనా సరే 30 రోజుల పాటు గొబ్బెమ్మలు ఇంటి ముందు పెట్టి, అవి ఎండిపోయిన తర్వాత మంటల్లో వేసి ఆ మంటల్లో తనని తోస్తేనే మరణించేలా వరమివ్వమని బ్రహ్మదేవుడిని రురువు కోరతాడు. మిగతా సమయాల్లో మరణించకుండా బ్రహ్మదేవుడి నుంచి వరం పొందుతాడు. అనంతరం దేవతలను రురువు పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేశాడు. ఈ నేపథ్యంలో ధనుర్మాసంలో దేవతలంతా 30 రోజుల పాటు ఇంటి ముందు గొబ్బెమ్మలు పెట్టి.. ఆ తర్వాత వాటిని కుప్పగా పోసి.. మంట పెడతారు. అందులోకి రురువును తోసేస్తారు. రాక్షసుడి చనిపోవడంతో.. అందుకు సంకేతంగా భోగి రోజు భోగి మంటలు వేసుకోవడం అనవాయితీగా వస్తోంది.

#### సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు వార్నింగ్

#### రురువు అంటే..

అంతేకాదు.. రురువు అంటే సూక్ష్మక్రిమి అని అర్థం. చలికాలం వాతావరణంలో సూక్ష్మక్రిములన్నీ తొలగి పోవడానికి భోగి మంటలు వేస్తారు. అంతేకాదు.. మనలోని చెడు గుణాలన్నీ ఆ భోగి మంటల్లో కాల్చేయాలనే సంకేతాన్ని సైతం పెద్దలు సూచిస్తారు.

ప్రయాణికులకు మళ్లీ గుడ్ న్యూస్ చెప్పిన దక్షిణ మధ్య రైల్వే

#### ఇలా చేస్తే గ్రహ దోషాలు..

భోగి రోజు.. పిల్లలు, పెద్దలందరూ వేకువజామునే లేచి ఎంతో ఉత్సాహంగా భోగి మంటలను వేస్తారు. వాటిలో ఇంట్లో పాత సామాన్లు, అలాగే ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలను సైతం వేస్తారు. అయితే భోగి మంటల పక్కన ఒక బిందెడు నీళ్లను ఉంచాలని.. ఆ నీళ్లు వేడెక్కిన తర్వాత ఆ నీటిని బకెట్లో కొన్నింటిని పోసుకోని స్నానం చేయడం ద్వారా గ్రహ దోషాలు సైతం తొలగిపోతాయని శాస్త్ర పండితులు వివరిస్తున్నారు.

#### వేరే వారికి పుట్టిన బిడ్డ.. తన బిడ్డగా చెప్పుకొంటుంది

#### జాతక దోషాలు తొలగాలంటే..

అలాగే జాతకంలోని పలు దోషాలు తొలగాలంటే.. గొప్ప పరిహారం సైతం ఉందని వారు పేర్కొంటున్నారు. ఒక ఎర్రటి వస్త్రంలో కర్పూరం, కొన్ని తెల్ల ఆవాలు, రెండు గోమతి చక్రాలు వేసి మూట కట్టాలి. దానితో భోగి మంటల చుట్టూ మూడు ప్రదక్షిణలు చేయాలి. ఆపై మూటను మంటలో వేయాలి. ఇలా చేయడం వల్ల జాతక దోషాలు తొలగిపోతాయని.. ఆ వెంటనే అదృష్టం కలిసివస్తుందని శాస్త్ర పండితులు చెబుతున్నారు. ఈ చిన్న పరిహారం పాటించడం వల్ల సంవత్సర పాటు కుటుంబమంతా సంతోషంగా ఉంటుందని.. ఆర్థిక సమస్యలు సైతం ఉండవని వారు స్పష్టం చేస్తున్నారు.

#### నారా వారి పల్లెకు సీఎం చంద్రబాబు.. అయితే

#### బూడిదతో ఇలా చేస్తే..

అదే విధంగా భోగి మంటల అనంతరం.. ఆ బూడిదను నుదుటి మీద బొట్టు, హృదయం, చేతుల మీద రాసుకోవాలని వారు సూచిస్తుర్రు. అలా అగ్ని దేవుడి నుంచి సిరిసంపదలు రావాలని 'శ్రీయమిచ్ఛేత్? హుతాసనాత్?' అనే మంత్రాన్ని 11 సార్లు కూర్చొని జపించాలని వివరిస్తున్నారు. శ్రీయము అంటే సంపద, హుతాసనాడు అంటే అగ్ని దేవుడు.. ఇలా చేయడం వల్ల అగ్ని దేవుడు సిరిసంపదలను అందిస్తాడని చెబుతున్నారు.

# స్వచ్ఛ ఎనర్జీ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం: సీఎం

1995-96లో మేమే దీపం కనెక్షన్లు ఇచ్చాం

నేడు దీపం-2 కింద ఏటా 3 ఉచిత సిలిండర్లు

గోదావరి బేసిన్‌లో గ్యాస్‌ను రాష్ట్రంలో ఉపయోగించుకునేందుకు సహకారం

ఈ రంగంపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం

పన్నులు 24 శాతానికి పెంపు


దీంతో వేరే రాష్ట్రాలకు వెళ్లిపోయిన కంపెనీలు

మేమొచ్చాక పన్నులను 5 శాతానికి తగ్గించాం

పెట్టుబడిదారులకు స్నేహపూర్వక వాతావరణం

సంస్థలు భారీగా పెట్టుబడులు పెట్టాలి: బాబు తిరుచానూరులో పైపులైను ద్వారా వంట గ్యాస్ సరఫరా ప్రారంభం పెట్టుబడిదారులకు రాష్ట్రంలో మంచి స్నేహపూర్వక వాతావరణం ఏర్పరుస్తాం. పెట్టుబడులు పెట్టేందుకు సంస్థలు ముందుకు రావాలి. మన గోదావరి బేసిన్‌లో 40 శాతం సహజ వాయువు ఉత్పత్తి జరుగుతోంది. దీనిని రాష్ట్రంలో ఉపయోగించుకునేందుకు పూర్తి సహకారం అందిస్తాం.

**- సీఎం చంద్రబాబు**



తిరుపతి, : కాలుష్య రహిత ఇంధన వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రాన్ని గ్రీన్ అండ్ క్లీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆదివారం సాయంత్రం తిరుపతిలోని హెూటల్ తాజ్‌లో ఏజీ అండ్ పీ ప్రథమ్-థింక్ గ్యాస్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతి?థిగా పాల్గొన్నారు. ఇంధన రంగంలో దేశంలోనే అతిపెద్ద ప్రైవేటు సంస్థల్లో ఒకటైన ఏజీ అండ్ పీ సంస్థ తమ కార్యకలాపాలను మరింతగా విస్తరిస్తుండడాన్ని అభినందించారు. తిరుపతి నుంచి నూతన సీఎన్‌జీ, పీఎన్‌జీ ప్రాజెక్టులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఫ్యుయెల్ ఎనర్జీలో మార్పులు వస్తున్నాయని చెప్పారు. ఒకప్పుడు కట్టెల పొయ్యి మీద వంట చేసుకునే వాళ్లమని, ఉమ్మడి రాష్ట్రంలో 1995-96 నడుమ ఎల్పీజీ కనెక్షన్లు (దీపం) మంజూరు చేశామని గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతి కుటుంబానికీ దీపం-2 పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. తాజాగా స్వచ్ఛమైన, సురక్షితమైన సహజ వాయువుతో కూడిన సీఎన్‌జీని పైపులైను ద్వారా ఇంటింటికీ సరఫరా చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. '2014-19 నడుమ రాష్ట్రంలో రూ.11,120 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు, 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్ల మంజూరుకు మా ప్రభుత్వమే భాగ్యనగర్ గ్యాస్, గోదావరి గ్యాస్, మేఘా గ్యాస్, ఐవోసీ, ఏజీ అండ్ పీ కంపెనీలకు అనుమతి ఇచ్చింది. అప్పట్లో నేను ముఖ్యమంత్రిగా నాచురల్ గ్యాస్ ట్యాక్సేషన్ 8 శాతం ప్రకటించగా.. గడచిన ఐదేళ్లలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. పైగా పన్నులను 24 శాతానికి పెంచేయడంతో ఈ సంస్థలు రాష్ట్రంలో తమ కార్యకలాపాలను నిలిపివేసి పొరుగు రాష్ట్రాలకు వెళ్లాయి. ఇప్పుడు మా ప్రభుత్వం ఈ పన్నులను తిరిగి 5 శాతానికి తగ్గించింది. కొన్ని నెలల కిందట శ్రీసిటీలో గ్యాస్ ఇన్‌ఫ్రా యూనిట్ ప్రారంభించాం. గత ఐదు నెలల్లో ఆ కంపెనీ 51 సంస్థలతో సంబంధాలు ఏర్పరచుకుని వేగంగా అభివృద్ధి చెందుతోంది' అని తెలిపారు. ఇటీవల ప్రధాని మోదీ విశాఖలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులో భాగంగా ఎన్‌టీపీసీ, జెన్‌కో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టును రూ.1.80 లక్షల కోట్లతో ప్రారంభించిన సంగతిని సీఎం గుర్తు చేశారు. రిలయన్స్ సంస్థ బయో ఫ్యుయెల్‌ను రూ.60 వేల కోట్ల పెట్టుబడితో 500 ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. గ్రీన్ కో ద్వారా సోలార్ విండ్, పంప్డ్ ఎనర్జీ వంటి వాటిపైన, అలాగే కాకినాడ పోర్టులో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుపైన రాష్ట్రప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ఏజీ అండ్ పీ కంపెనీ రానున్న ఐదేళ్లలో రూ.10 వేల కోట్ల పెట్టుబడితో పది వేల మందికి ఉపాధి అందించేందుకు కృషి చేస్తోందని, ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. తర్వాత హెూటల్ తాజ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం సీఎన్‌జీ ఆధారిత వాహనాల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అలాగే సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా చెత్త సేకరణ కోసం సీఎన్‌జీ వాణిజ్య వాహనాలను తిరుపతి మున్సిపల్ కమిషనర్‌కు అప్పగించారు. రేణిగుంట మండలం గాజులమండ్యంలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను, సీఎన్‌జీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను, చిత్తూరులో ఏజీ అండ్ పి ప్ర?థమ్ థింక్ గ్యాస్ సీఎన్‌జీ మదర్ స్టేషన్‌ను ప్రారంభించి.. నెల్లూరులో ఎస్‌సీఎన్‌జీ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. ఏజీ అండ్ పీ కంపెనీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన జపాన్ ప్రతినిధులతో కూడా ఆయన సమావేశమయ్యారు.

#### తిరుచానూరులో పైపులైను ద్వారా వంట గ్యాస్

ముఖ్యమంత్రి ఆదివారం సాయంత్రం తిరుచానూరులో ఏజీ అండ్ పీ కంపెనీ పైపులైన్ ద్వారా వంట గ్యాస్ సరఫరాను ప్రారంభించారు. ఆయన విమానాశ్రయం నుంచి తిరుచానూరు పాత రేణిగుంట రోడ్డులో బనియన్ ఫ్యాక్టరీ సమీపంలో శరవణ, లీలావతి దంపతుల ఇంటికి వెళ్లారు. ఇంట్లో పైప్డ్ నాచురల్ గ్యాస్ సరఫరాను స్విచాన్ చేసి ప్రారంభించారు. స్వయంగా స్టవ్ వెలిగించి పాలు కాచి టీ తయారు చేశారు. తన చేతులతోనే ఆ దంపతులకు, అలాగే మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి, కలెక్టర్ వెంకటేశ్వర్‌కు, ఎమ్మెల్యే పులివర్తి నానికి అందించారు. ఆ కుటుంబీకులతో కొంతసేపు ముచ్చటించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శరవణ కుటుంబం సొంత ఇల్లు కట్టుకోవడానికి రూ.4 లక్షలు, పాడియావుల కొనుగోలుకు మరో రూ.2 లక్షలు.. మొత్తం రూ.6 లక్షల ఆర్థిక సాయాన్ని తక్షణం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. సాక్షాత్తూ సీఎం తమ ఇంటికి వచ్చి స్వయంగా టీ కాచి అందించడం, తమతో కూర్చుని సమస్యలు అడిగి తెలుసుకోవడం, రూ.6 లక్షల తక్షణ ఆర్థిక సాయం ప్రకటించడంతో తమకు సంక్రాంతి ఒకరోజు ముందుగానే వచ్చిందంటూ ఆ కుటుంబం ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయింది.

# కాయ్.. రాజా కాయ్!

తెలుగు వారి అతిపెద్ద పండుగ సంక్రాంతి. పిల్లాపాపల సందళ్ల నుంచి యువతుల రంగవల్లుల వరకు సంక్రాంతి శోభ ద్విగుణీకృతం!! అంతేనా.. కోడిపందేలు, పేకాట, గుండాటలతో పందెం రాయుళ్లు చేసే సందడి మరో లెవెల్. వెరసి భోగి నుంచి కనుమ వరకు మూడు రోజుల పాటు పల్లెల్లో 'కాయ్.. రాజా కాయ్'!!

కోడి పందేలకు బరులు సిద్ధం

పేకాట, గుండాటలు కూడా

కోస్తా పల్లెల్లో సంక్రాంతి కోలాహలం

పల్లెలు దాటి పట్టణాలకు పందేలు

విజయవాడ నగరానికి చేరిన సంస్కృతి

గెలిచిన వారికి భారీ కానుకలు కూడా

బుల్లెట్లు, జీపుల వంటి వాహనాలు

తెలంగాణ సహా పలు రాష్ట్రాల నుంచి

నోట్ల కట్టలతో పందెంరాయుళ్లు సై

తెలుగు లోగిళ్లు సంక్రాంతి సొబగును సంతరించుకున్నాయి. సోమవారం భోగితో ప్రారంభమయ్యే మూడు రోజుల అతి పెద్ద పండుగ అందరినీ మురిపించనుంది. తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు పెట్టపీట వేస్తూ పల్లెల్లో సంక్రాంతి సంబరాలు మిన్నంటనున్నాయి. ఇదే సమయంలో సంక్రాంతి సంబరాల్లో భాగమైన కోడి పందేలు కూడా భారీ ఎత్తున జరగనున్నాయి. వీటితోపాటు గుండాట, లోన బయట, పేకాటలు కూడా పందెంరాయుళ్లను ఖుషీ చేయనున్నాయి. మందు-విందు-చిందు వంటి ప్రత్యేక ఏర్పాట్లతో కోస్తా సహా పలు జిల్లాల్లో కోడి పందేల బరులు ఈ దఫా భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. చిత్రం ఏంటంటే.. ఈ 'సంస్కృతి'లో తరతమ భేదాలు కానీ, రాజకీయ విభేదాలు కానీ లేకుండా అందరూ చేతులు కలపడమే!!

#### ఉమ్మడి కృష్ణాలో..

ఉమ్మడి కృష్ణాజిల్లాలోని అంపాపురం బరిని రూ.3 కోట్లకు ఓ పార్టీ నాయకులు కొనుగోలు చేశారు. ఈ మొత్తాన్ని రాబట్టుకునేందుకు ఇక్కడ కోడిపందేలతో పాటు పేకాట, గుండాట, కోత ముక్కాట, లోనబయట నిర్వహణకు రంగం సిద్ధం చేశారు. మద్యం విక్రయాలకు ప్రత్యేకంగా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్టు సమాచారం. ఎన్టీఆర్ జిల్లాలోని అంబాపురం, జక్కంపూడిలోని పాములకాల్వ ప్రాంతాల్లో బరులను ఏర్పాటు చేయడానికి ఇద్దరు ప్రజాప్రతినిధుల అనుచరులు సిద్ధమయ్యారు. తెలంగాణకు సరిహద్దు గ్రామాలుగా ఉన్న గరికిపాడు, బూదవాడ, తొర్రగుంటపాలెం, తిరుమలగిరి, జగ్గయ్యపేటలో బరులు సిద్ధం చేశారు. పెనుగంచిప్రోలు, కంచికచర్లలో హైటెక్ జూదం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. విజయవాడ నడిబొడ్డున ఉండే రామవరప్పాడులో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నివాసం ఉండే ఖరీదైన గేటెడ్ కమ్యూనిటీ చెంతనే ఓ ప్రజాప్రతినిధి అనుచరులు కోడిపందేల బరులు ఏర్పాటు చేశారు. విజయవాడలోని పటమటలంకలో భోగి నుంచి కనుమ వరకు పందేలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సంక్రాంతి పండుగ వేళ బాపట్ల జిల్లాలో ఏర్పాటు చేసిన బరుల్లో కోళ్లు కాళ్లు దువ్వుతున్నాయి. మరోవైపు గుట్టుచప్పుడు కాకుండా పేకాట నిర్వహిస్తున్నారు. కోడి పందేలు ఒక రోజు ముందే అంటే ఆదివారమే ప్రారంభమయ్యాయి. ఇక, పేకాట మాత్రం గడచిన రెండు రోజుల నుంచి రేపల్లె, వేమూరు, బాపట్ల నియోజకవర్గాల పరిధిలో జోరుగా సాగుతోంది. రేపల్లె శివారులోని ఉప్పూడి పరిధిలో రాత్రి 7 గంటల నుంచి మొదలై తెల్లవారే వరకు పేకాట కొనసాగుతోంది.

#### లాడ్జిలన్నీ ఫుల్..

తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన పందెం రాయుళ్లు బాపట్లలో తిష్ట వేశారు. రెండు రోజుల క్రితమే తీర ప్రాంత గ్రామాలకు వచ్చిన వాళ్లు కొంతమంది గుంటూరులోని లాడ్జిల్లో, మరికొంత మంది రేపల్లెలో బస చేశారు. ఒక్కో ఆటకు 5 లక్షల నుంచి పది లక్షల వరకు చేతులు మారుతున్నట్లు తెలుస్తోంది.

#### పశ్చిమలో జోష్

పశ్చిమగోదావరిలో సంక్రాంతి జోష్ అంబరాన్ని తాకుతోంది. ఎన్నడూ లేనివిధంగా ఈసారి పల్లెలకు కుటుంబ సమేతంగా ఇతర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు విచ్చేశారు. సంక్రాంతి అంటే పశ్చిమలో సంప్రదాయ కోడి పందేలకు నెలవు. నేతలతో సహా సామాన్య ప్రజల వరకు పందేల కోసం తహతహలాడుతుంటారు. భీమవరం మండలం దేగానగర్, పెదఅమిరం, సీసలి గ్రామాల్లో పెద్ద బరులు ఏర్పాటు చేశారు. బుల్లితెర నటులు పశ్చిమబాట పడుతున్నారు. ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలోనే దా దాపు 300కి పైగా బ రులు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలోని అన్ని హెూటళ్లు తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, రాయలసీమ వాసులతో నిండిపోయాయి. వసతుల కోసం ఎన్నడూ లేని డి మాండ్ ఏర్పడింది.

#### హెచ్చరికలు 'కామన్'

ఒకవైపు పందెం రాయుళ్లు కోడిపందేలు, పేకాట, గుండాట వంటి వాటిలో బిజీగా ఉంటే.. పోలీసులు మాత్రం హెచ్చరికలు చేస్తున్నారు. కోడి పందేలు, పేకాట, గుండాటలు జరిపితే చర్యలు తప్పవని అన్ని జిల్లాల అధికారులు చెబుతున్నారు. కానీ, పందెం రాయుళ్లు ఈ హెచ్చరికలను తేలికగా తీసుకోవడం గమనార్హం.

#### విలువైన కానుకలు

కోడి పందేల బరుల వద్ద ఎన్‌ఫీల్డ్ వాహనాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. బాపట్ల జిల్లా కొల్లూరు, జంపని కోడి పందాల బరుల వద్ద నిర్వాహకులు ప్రతిపాదించిన పందేలు నెగ్గిన వారికి ఎన్‌ఫీల్డ్ ద్విచక్ర వాహనాలు బహుమతులుగా ఇవ్వనున్నారు. గత ఏడాది కొల్లూరు మండలం పెసర్లంక వద్ద ఏర్పాటు చేసిన కోడి పందాల బరిలో రెండు ఎన్‌ఫీల్డ్ వాహనాలను నిర్వాహకులు.. ఒక్కొక్క కోడి పుంజు ఐదు పందాలు గెలిచిన వారికి బహుమతిగా అందజేశారు.


# ఏథర్ నుంచి నయా స్కూటర్లు

ప్రారంభ ధర రూ.1.3 లక్షలు




ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ సంస్థ ఏథర్..మరో రెండు మాడళ్లను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. 2025 ఏథర్ 450 పేరుతో విడుదల చేసిన ఈ స్కూటర్లు రెండు రకాల్లో లభించనున్నాయి. వీటిలో ఏథర్ 450 ఎస్ మాడల్ ధర రూ.1,29,999 కాగా, 2.9 కిలోవాట్లా బ్యాటరీ కలిగిన 450 ఎక్స్ మాడల్ రూ.1,46,999, 3.7 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన 450 ఎక్స్ మాడల్ విలువ రూ.1,56, 999,450 అపెక్స్ మాడల్ ధర రూ.1,99,999 గా నిర్ణయించింది. ఈ ధరలు బెంగళూరు షోరూంనకు సంబంధించినవి. సింగిల్ చార్జింగ్‌తో 105 కిలోమీటర్ల నుంచి 161 కిలోమీటర్ల వరకు మైలేజీ ఇవ్వనున్నది. దేశవ్యాప్తంగా ఉన్న కంపెనీ రిటైల్ అవుట్‌లెట్లలో ఈ స్కూటర్ల కోసం బుకింగ్ చేసుకోవచ్చునని సూచించింది. ఈ స్కూటర్లపై ఎనిమిదేండ్లు లేదా 80 కిలోమీటర్ల వరకు వ్యారెంటీ కల్పిస్తున్నది.

# పెళ్లి కాని జంటలకు నో ఎంట్రీ ఓయో కొత్త పాలసీ



ప్రముఖ ట్రావెల్, హోటల్ బుకింగ్ ప్లాట్‌ఫారమ్ ఓయో కొత్త చెక్-ఇన్ పాలసీ తీసుకొచ్చింది. ఈ పాలసీ ప్రకారం.. ఇక మీదట పెళ్లి కాని కపుల్స్‌కు ఓయోలో రూమ్ బుక్ చేసుకునే సదుపాయం ఉండదు. సవరించిన మార్గదర్శకాలు ముందుగా ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ నగరంలోని అన్ని హోటళ్లలో తక్షణమే అమల్లోకి రాబోతున్నాయి. ఇక్కడి గ్రౌండ్ లెవెల్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా కొత్త చెక్-ఇన్ పాలసీ నిబంధనలు అన్ని నగరాల్లోని భాగస్వామ్య హోటళ్లలో అమలుచేస్తామని ఓయో కంపెనీ ప్రకటించింది. ఈ ఏడాదే దేశవ్యాప్తంగా ఈ పాలసీని అమల్లోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆదివారం ఓ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. హాస్పిటాలిటీ చైన్ తన భాగస్వామ్య హోటళ్ల కోసం చెక్-ఇన్ విధానాలను సవరించింది. సవరించిన కొత్త మార్గదర్శకాలు ఈ సంవత్సరమే అమలులోకి వస్తాయి. కొత్త చెక్-ఇన్ పాలసీ ప్రకారం.. చెక్-ఇన్ సమయంలో అన్ని జంటలు చెల్లుబాటు అయ్యే రిలేషన్‌షిప్ ప్రూఫ్‌ను సమర్పించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ బుకింగ్‌లకు కూడా ఇది వర్తిస్తుంది. మీరట్ సహా అనేక నగరాల ప్రజల నుంచి పెళ్లి కాని జంటలకు ఓయోలో రూమ్‌లు ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తమవడంతో.. ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఓయో నార్త్ ఇండియా రీజియన్ హెడ్ పవాస్ శర్మ మాట్లాడుతూ, “%ఓూ% సురక్షితమైన, బాధ్యతాయుతమైన ఆతిథ్య పద్ధతులను కొనసాగించడానికి కట్టుబడి ఉంది. మేము వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవిస్తాం. అలాగే పౌరసమాజ అభిప్రాయాలకు అనుగుణంగా చట్టప్రకారం మా బాధ్యతను మేం నిర్వర్తిస్తాం. కుటుంబాలు, విద్యార్థులు, వ్యాపారులు, ఒంటరి ప్రయాణీకులకు సురక్షితమైన అనుభవాన్ని అందించే బ్రాండ్‌గా ఉండాలనేది మా ధ్యేయం. అందుకే పాత విధానాన్ని సవరించి కొత్త చెక్-ఇన్ పాలసీ తీసుకొచ్చాం.“ కస్టమర్లలో సంస్థపై విశ్వాసం కలిగించి బుకింగ్‌ల సంఖ్య పెంచుకునేందుకు ఈ నిర్ణయం తీసుకుంది ఓయో సంస్థ. అయితే, రిలేషన్‌షిప్ ప్రూఫ్‌గా ఏ పత్రాలు చూపిస్తే చెల్లుబాటు అవుతుందనేది ఇంకా వెల్లడించలేదు. దేశవ్యాప్తంగా అనైతిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్న హోటళ్లను బ్లాక్‌లిస్ట్ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించింది ఓయో. అలాగే సంస్థ బ్రాండింగ్‌ని ఉపయోగిస్తున్న అనధికార హోటళ్లపైనా చర్యలు తీసుకునే దిశగా అడుగులేస్తోంది. పోలీసులు, హోటల్ భాగస్వాములు సురక్షితమైన ఆతిథ్యంపై ఉమ్మడి సెమినార్‌లు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తోంది.

# నేటి బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే



గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలలో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. అయితే ఈరోజు (డిసెంబర్ 5న) మాత్రం దేశంలో వీటి ధరల్లో పెద్దగా మార్పులేదు. ఈ క్రమంలో నేడు ఉదయం 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 78,860కు చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,300కు చేరింది. అదే సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 78,710కు చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ.72,150కు చేరుకుంది. అయితే రానున్న రోజుల్లో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంటున్నారు. ఇక వెండి ధరల విషయానికి వస్తే ఇవి కూడా నిలకడగా ఉన్నాయి. నేడు కిలో వెండి ధర రూ.91,500గా ఉంది.

**దేశంలోని ప్రధాన నగరాల్లో 22 క్యారెట్ గోల్డ్ రేట్, 24 క్యారెట్ గోల్డ్ రేట్**

చెన్నైలో రూ. 72,150 రూ. 78,710
ఢిల్లీలో రూ. 72,300 రూ. 78,860
కోల్‌కతాలో రూ. 72,150 రూ. 78,710
బెంగళూరులో రూ. 72,150 రూ. 78,710
హైదరాబాద్‌లో రూ. 72,150 రూ. 78,710
విజయవాడలో రూ. 72,150 రూ. 78,710
అయోధ్యలో రూ. 72,300 రూ. 78,860
ఆగ్రాలో రూ. 72,300 రూ. 78,860
ముంబైలో రూ. 72,150 రూ. 78,710
వడోదరలో రూ. 72,200 రూ. 78,760
కేరళలో రూ. 72,150 రూ. 78,710
పూణేలో రూ. 72,150 రూ. 78,710

**బంగారం స్వచ్ఛత తెలుసుకోవడం ఎలా?**

బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ద్వారా హాల్ మార్కులు ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్‌లపై 958, 22 క్యారెట్‌పై 916, 21 క్యారెట్‌పై 875, 18 క్యారెట్‌పై 750 అని రాసి ఉంటుంది. ఎక్కువగా బంగారాన్ని 22 క్యారెట్లలో విక్రయిస్తుండగా, కొందరు 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తున్నారు. 24 క్యారెట్ల బంగారం 99.9% స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో 9% రాగి, వెండి, జింక్ వంటి ఇతర లోహాలను కలపడం ద్వారా ఆభరణాలను తయారు చేస్తారు.

**గమనిక:** పైన పేర్కొన్న బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే ముందు మళ్లీ రేట్లు తెలుసుకోవాలని సూచన. వీటిలో %+గూ, ఎజూ% వంటి ఇతర ఛార్జీలు కలిగి ఉండవు.

# స్మార్ట్‌సిటీపై ప్రభుత్వం శీతకన్ను




**భూములు సిద్ధంగా ఉన్నా పడని ముందడుగు**

జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం మీనమేశాలు లెక్కిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం స్మార్ట్‌సిటీ ప్రాజెక్టును మంజూరు చేసినప్పటికీ పనులు చేపట్టడానికి పరిశ్రమల మంత్రిత్వ శాఖ ముందుకురావడం లేదు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే దీనికి అవసరమైన భూసేకరణ చేసినప్పటికీ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీకి సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేయడంలో విఫలమవుతున్నారు. ఎన్ఐసీడీపీ కింద కేంద్రం గతేడాది ఆగస్టులో జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీనీ ప్రాజెక్టును మంజూరు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్-నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా మంజూరైన ఈ స్మార్ట్‌సిటీ మొదటి దశలో రూ. 2,361 కోట్లతో 3,245 ఎకరాల్లో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టుతో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు, 1.74 లక్షల ఉద్యోగాలు లభించనున్నాయని అంచనా. ఆటోమొబైల్, రవాణా, ఎలక్ట్రికల్ విడిభాగాలు, మెటల్స్-నాన్ మెటాలిక్ మినరల్స్, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర పరిశ్రమలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణలో భాగంగా ప్లగ్ అండ్ ప్లే, వాక్ టూ వర్క్ విధానంలో ఈ స్మార్ట్‌సిటీలను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్దేశించింది. అత్యాధునిక మౌలిక సదుపాయాల కల్పన ద్వారా భారీగా పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు సమతుల అభివృద్ధికి ఇది తోడ్పాటును అందించే అవకాశముంది. పీఎం గతిశక్తి నిబంధనల ప్రకారం ఇండస్ట్రియల్ ఇకోసిస్టం, స్కిల్డ్ వర్క్‌ఫోర్స్‌తో, విద్యా, వైద్య సదుపాయాలు, రవాణా వ్యవస్థతో కూడిన సమీకృత అభివృద్ధి, మంచినీరు, విద్యుత్, గ్యాస్, టెలికం, రోడ్డు, రైలు, ఎయిర్‌పోర్టు తదితరవాటి కనెక్టివిటీ, పర్యావరణానికి హాని కలుగని విధంగా వీటిని తీర్చిదిద్దాల్సివుంది.

**కేసీఆర్ హయాంలోనే భూసేకరణ..**

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జహీరాబాద్, న్యాలకల్, ఝరాసంఘం మండలాల పరిధిలో సుమారు 13,500 ఎకరాల్లో నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్-జహీరాబాద్(నిమ్జ్) కోసం సేకరించాలని నిర్ణయించగా, అందులో 10 వేల ఎకరాల భూసేకరణ పూర్తయింది. దీనికి పర్యావరణ అనుమతులు కూడా లభించాయి. ప్రస్తుతం కేంద్రం మంజూరు చేసిన ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ కూడా ఈ ప్రాంతంలోనే ఉంది. సంగారెడ్డి జిల్లాలోని న్యాలకల్, ఝరాసంగం మండలాల్లోని 17 గ్రామాల్లో జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతం కేంద్రంగా ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ నిర్మాణం చేయాలని నిర్ణయించారు. మొత్తం రెండు దశల్లో, దాదాపు 12,500 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు విస్తరించే విధంగా ప్రతిపాదనలున్నాయి. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్ మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్(ఎన్ఐసీడీఐటీ) ఫ్రేమ్ వర్‌లో భాగంగా.. 3,245 ఎకరాల్లో మొదటి దశలో పనులు ప్రారంభించాల్సి ఉంది.

**అనుకూలతలున్నా పడని ముందడుగు..**

ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ పూణె-మచిలీపట్నం జాతీయ రహదారికి(ఎన్‌హెచ్-65)కి రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. దీంతోపాటుగా నిజాంపేట్-బీదర్ రాష్ట్ర రహదారి(ఎస్‌హెచ్-16), జహీరాబాద్-బీదర్ రాష్ట్ర రహదారి(ఎస్‌హెచ్-14) సమీపంలోనే ఉన్నది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుకు కేవలం 65 కిలోమీటర్లు, ప్రతిపాదిత రీజనల్ రింగ్‌రోడ్డుకు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ పూర్తయితే సుమారు 1.74 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించడంతోపాటు పన్నుల రూపంలో ప్రభుత్వానికాదాయం సమకూరే అవకాశాలున్నాయి. అయినా ప్రభుత్వం దీనిపై ఉదాశీన వైఖరి ప్రదర్శిస్తున్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీకి అవసరమైన పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు అధికావర్గాలు చెబుతున్నాయి. ఇది ఎప్పటికి సాకారమవుతుందో వేచి చూడాల్సిందే.

# హైదరాబాద్‌లో స్టాండర్డ్ గ్లాస్ మరో యూనిట్

**రూ.130 కోట్లతో ఏర్పాటు చేస్తున్న సంస్థ**



రాష్ట్రానికి చెందిన ప్రత్యేక ఇంజినీరింగ్ పరికరాల తయారీ సంస్థ స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్..హైదరాబాద్‌లో మరో ప్లాంట్‌ను నెలకొల్పబోతున్నది. ఇప్పటికే నగరం చుట్టు తొమ్మిది యూనిట్లు ఉండగా, రూ.130 కోట్ల పెట్టుబడితో పదో యూనిట్‌ను నెలకొల్పబోతున్నట్లు, వచ్చే ఏడాదిన్నరలోగా ఈ యూనిట్ అందుబాటులోకి రాబోతున్నట్లు కంపెనీ చైర్మన్ నాగేశ్వర్ రావు తెలిపారు. నగరానికి సమీపంలోని జిన్నారం వద్ద 36 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేయతలపెట్టిన ఈ యూనిట్‌లో ఆయిల్-గ్యాస్, పెట్రోకెమికల్స్, వంటనూనెలకు సంబంధించి రియక్టర్లను తయారు చేయనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం సంస్థ చేతిలో రూ.450 కోట్ల విలువైన ఆర్డర్లు ఉన్నాయని, వీటిని వచ్చే ఏడాదిలోగా సరఫరా చేయనున్నట్లు తెలిపారు. దేశీయంగా రియక్టర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ సరికొత్త ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు, వీటిని దేశవ్యాప్తంగా సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.540 కోట్లుగా ఉన్న టర్నోవర్, ప్రతియేటా రెండంకెల వృద్ధిని నమోదు చేసుకుంటున్నదని, ఇదే క్రమంలో వచ్చే ఐదేండ్లలో రూ.4 వేల కోట్ల టర్నోవర్ చేరుకునే అవకాశాలున్నాయన్నారు.

**సోమవారం నుంచి ఐపీవో..**

వచ్చే సోమవారం నుంచి ఐపీవోకి రాబోతున్నట్లు సంస్థ ప్రకటించింది. షేరు ధరల శ్రేణిని రూ.133 నుంచి రూ.140గా నిర్ణయించింది. రూ.10 ముఖ విలువ కలిగిన 1.42 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో విక్రయించనుండటంతో రూ.400 కోట్ల వరకు నిధులు సమకూరవచ్చునని తెలిపింది. ఈ నెల 6న ప్రారంభంకానున్న ఐపీవో 8న ముగియనున్నది. ఇన్వెస్టర్లు కనిసంగా 107 ఈక్విటీ షేర్లను బిడ్డింగ్ చేయాల్సివుంటుంది. ఇలా సేకరించిన నిధులను రుణాలను తిరిగి చెల్లింపులు జరపడానికి, వ్యాపార విస్తరణకోసం వినియోగించనున్నది.

# రుణాలు తీసుకోవడం గగనమే




**రిజర్వు బ్యాంక్ కొత్త నిబంధనలతో సామాన్యులకు తప్పని ఇబ్బందులు**

సామాన్యులకు రిజర్వుబ్యాంక్ గట్టిషాకిచ్చింది. ఒకేసారి పలు బ్యాంకుల్లో వ్యక్తిగత రుణాలు తీసుకోవాలనుకునేవారికి సెంట్రల్ బ్యాంక్ పరిమితులు విధించింది. బ్యాంకులు విరివిగా రుణాలు మంజూరు చేస్తుండటంపై గతంలో ఆందోళన వ్యక్తంచేసిన సెంట్రల్ బ్యాంక్..వీరికి ముకుతాడువేయడానికి ఏకంగా నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది. దీంతో ఈ నూతన సంవత్సరంలో తక్కువ వ్యవధిలో పలు బ్యాంకుల్లో ఎక్కువ సంఖ్యల్లో రుణాలు తీసుకోవడం ఇక కుదరకపోవచ్చు. ఈ నూతన నిబంధనలతో ఒకేసారి పలు బ్యాంకుల్లో రుణాలు తీసుకోవడం అంత సులభం కాదు. పలువురు ఖాతాదారులు తమ సంపాదనకు మించి రుణాలు తీసుకుంటున్నారని, తిరిగి చెల్లింపులు జరపడంలో విఫలంకావడంతో బ్యాంకుల్లో నిరర్థక ఆస్తులు పెరగడానికి ఇవే కారణమని గుర్తించిన ఆర్బీఐ, వీటికి చెక్ పెడుతూ నూతన మార్గదర్శకాలను రూపొందించి విడుదల చేసింది.

**ఇదీ సంగతి**

బ్యాంకులు తమ రుణ రికార్డులను ప్రతి పదిహేను రోజులకోసారి నివేదించాల్సి ఉండటమే ఇందుకు కారణం. గతంలో ఈ గడువు నెలరోజులుగా ఉండేది. రికార్డులు తరుచూ అప్‌డేట్ అవుతుండటం వల్ల రుణాలు తీసుకునేవారి విషయంలో ఎక్కువ తనిఖీలు జరిగే అవకాశాలుంటాయి. తద్వారా ఒకేసారి పలుచోట్ల రుణాలు తీసుకునేందుకు అవకాశం లేకపోవచ్చు. వ్యక్తిగత రుణాలు తీసుకొని ఎగ్గొట్టే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుండటంతో బ్యాంకులను ఇప్పటికే హెచ్చరించిన ఆర్బీఐ..ఈ రుణాల మంజూరుకు చెక్‌పెట్టింది. గతేడాది ఆగస్టులోనే ఈ మార్గదర్శకాలను విడుదల చేసినప్పటికీ, జనవరి 1, 2025 నుంచి అమలులోకి తేవాలని స్పష్టంచేసింది. ప్రస్తుతం ఈ కఠిన నిబంధనలు అమలులోకి రావడంతో రుణాలు తీసుకోవడం కష్టతరంకానున్నది. వేరువేరు రుణాలకు సంబంధించి ఈఎంఐలు, ప్రతినెలలో వేర్వేరు తేదీల్లో చెల్లింపులు జరుపుతుంటారు..నెల రోజులకోసారి ఆర్థిక సంస్థలు తమ రుణ సమాచారాన్ని వెల్లడించడం వల్ల, బకాయిలు తిరిగి చెల్లింపులు లేదా ఎగవేతల సమాచారాన్ని అందించడానికి 40 రోజుల వరకు సమయం అవుతున్నది%ొ%ఈ నూతన మార్గదర్శకాలతో 15 రోజుల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉండటంతో ఈ ఆలస్యాలు భారీగా తగ్గనున్నాయని విశ్లేషకులు వెల్లడించారు. పలు బ్యాంకులు రుణాల మంజూరుపై ఎస్బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి గతంలోనే ఆందోళన వ్యక్తంచేశారు. సెంట్రల్ బ్యాంక్ తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాలతో రుణాల తీసుకోకుండా అడ్డుకట్టవేయవచ్చునని చెప్పారు.

# మైక్రో ఎస్‌యూవీల్లో రారాజు

# టాటా పంచ్ ఇవీ డిటెయిల్స్




సాధారణంగా కార్ల తయారీలో, విక్రయంలోనూ మొదటి స్థానంలో నిలుస్తుంది మారుతి సుజుకి. చాలా కాలంగా అన్ని సెగ్మెంట్ల కార్ల విక్రయంలోనూ మారుతి సుజకి టాప్. 2024లో మాత్రం టాటా మోటార్స్ మైక్రో ఎస్‌యూవీ కారు టాటా పంచ్ అత్యధిక కార్లు విక్రయించిన రికార్డు నెలకొల్పింది. 2024లో కార్ల విక్రయాల్లో మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్, మారుతి సుజుకి ఎర్టిగా, మారుతి సుజుకి బ్రెజా, హ్యుండాయ్ క్రెటా కార్ల కంటే టాప్‌లో నిలిచింది మైక్రో ఎస్‌యూవీ కారు టాటా పంచ్. టాటా పంచ్ ఇంటర్నల్ కంబుస్టన్ ఇంజిన్ (ఐసీఈ), ఎలక్ట్రిక్ వర్షన్ కార్లతో కలిపి 2023లో 1,50,182 కార్లు విక్రయిస్తే, 2024లో 34.52 శాతం వృద్ధితో 2,02,031 యూనిట్లు విక్రయించింది. టాటా పంచ్ తొలుత 2021 అక్టోబర్ నెలలో మార్కెట్లో ఆవిష్కరించారు. 2024 జనవరిలో టాటా పంచ్.ఈవీ కారు మార్కెట్లోకి రావడంతో టాటా పంచ్ బ్రాండ్‌గా తనదైన ముద్ర వేసుకున్నది. టాటా పంచ్ పెట్రోల్, సీఎన్జీ, ఎలక్ట్రిక్ అవతార్‌ల్లో లభిస్తుండటం వల్లే ఈ కారు ఎక్కువగా అమ్ముడవుతున్నది. సేఫ్టీ ఫీచర్లతో వస్తున్న టాటాపంచ్ కారుకు భారత్ ఎన్-క్యాప్, గ్లోబల్ ఎన్-క్యాప్ వద్ద 5-స్టార్ రేటింగ్ లభిస్తుంది. దీంతోపాటు అతి తక్కువ ధరకే లభించడం కూడా అత్యధికంగా పంచ్ కార్లు అమ్ముడు కావడానికి కారణం. టాటా పంచ్ ఐసీఈ కారు 1.2 లీటర్ల రెవట్రోన్ పెట్రోల్ ఇంజిన్ (గరిష్టంగా 88పీఎస్ విద్యుత్, 115 ఎన్ఎం టార్క్) విత్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ అండ్ 5-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లలో లభిస్తుంది. సీఎన్జీ ఆప్షన్ (73 పీఎస్ విద్యుత్, 103 ఎన్ఎం టార్క్) విత్ 5- స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్‌లో అందుబాటులో ఉంది. టాటా పంచ్ సీఎన్జీ వేరియంట్ ట్విన్ సీఎన్జీ ట్యాంకులు కలిగి ఉంటుంది. టాటా పంచ్.ఈవీ కారు స్టాండర్డ్ వేరియంట్ (25కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ %-% సింగిల్ చార్జింగ్‌తో 315 కి.మీ దూరం ప్రయాణం, 60 కిలోవాట్ల విద్యుత్, 114 ఎన్ఎం టార్క్), లాంగ్ రేంజ్ వేరియంట్ (సింగిల్ చార్జింగ్‌తో 421 కి.మీ దూరం ప్రయాణం, 35కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్, 90కిలోవాట్ల విద్యుత్, 190 ఎన్ఎం టార్క్) వస్తున్నాయి. టాటా పంచ్ ఐసీఈ కారు ధర రూ.6.13 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.10.15 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలకుతుంది. టాటా పంచ్.ఈవీ కారు ధర రూ.9.99 లక్షల నుంచి (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.14.29 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలుకుతుంది.

# ఓటమి నేర్పే పాఠం




జీవితంలో ఓడిపోతే.. ఎవరేంటో తెలుస్తుంది. నువ్వేంటో అర్థమవుతుంది. ప్రపంచం ఏమిటో తెలిసొస్తుంది. విజయం అనే పదార్థానికి ఓటమి కొత్త రుచిని అందిస్తుంది. ప్రతీ ఎదురుదెబ్బ.. మళ్లీ పుంజుకోవడానికి అవసరమైన అవకాశాన్ని ఇస్తుంది. అంతకుముందుతో పోలిస్తే గొప్పగా నిలవడానికి దోహదం చేస్తుంది. ఓటమి ఎరుగని వ్యక్తితో పోలిస్తే.. వైఫల్యాలతో పడిలేచిన మనిషే దృఢంగా ఉంటాడు. అందుకే ఓటములకు బెంబేలెత్తిపోకండి. పరాజయాలను గుండెకు హత్తుకోండి. ఫెయిల్యూర్ నేర్పిన పాఠం ఒంటబట్టించుకుంటే.. జీవన సమరంలో అంతిమ విజేత మీరే! 'విజయం వరించినప్పుడు సంబురాలు చేసుకోవడం మంచిదే! కానీ, ఓటమి పాఠాలు నేర్చుకోవడం అంతకంటే ముఖ్యం' అంటాడు మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, వితరణశీలి బిల్ గేట్స్. విజయవంతైన ఏ వ్యక్తి కథయినా సాదాసీదాగా సాగిపోదు. అందులో వాళ్లు ఎదుర్కొన్న అవమానాలు, గాయాలు, కష్టాలు, వేదన, మానసికంగా నలిగిపోవటాలు.. ఇలా ఎన్నెన్నో అనుభవాలు కనిపిస్తాయి. జీవితంలో ఎదురైన పరాజయాలే తమకు అద్భుతమైన తెలివితేటలు నేర్పాయనీ, తర్వాత ప్రయాణంలో తారసపడిన ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే శక్తియుక్తులు ఇచ్చాయనీ విజేతల మాట! ఉలి దెబ్బలు ఓర్చుకున్న శిల.. అందమైన శిల్పంగా మారినట్టు, ఓటమి నేర్పిన పాఠాలు.. మనిషిని ఉన్నతుడిగా, అజేయుడిగా నిలబెడతాయన్నమాట! ఏదో ఒక రూపంలో ప్రతిఘటన ఎదురుకాకపోతే.. జీవితంలో మజా రాదు. ఎన్నో కోతలకు గురైతే గానీ వజ్రం విలువ పెరగదు! తీవ్రమైన యాతనలు ఎదురైనా తట్టుకున్నప్పుడే మన విలువ అపరిమితంగా పెరుగుతున్నది సత్యం.

## ఏది విజయం? ఏది అపజయం?

పరీక్షల్లో తక్కువ గ్రేడ్ రావడం, పరీక్ష తప్పటం, ఇంటర్వ్యూకి పిలుపు రాకపోవడం, వచ్చినా ఉద్యోగం పొందలేకపోవడం, వృత్తివ్యాపారాల్లో ఎదురీతలు, కష్టానికి తగిన ప్రతిఫలం పొందకపోవడం, జీవితంలో అగచాట్లు.. ఇవన్నీ వైఫల్యాలు అనుకోవచ్చు. ప్రఖ్యాత విశ్వవిద్యాలయంలో సీటు రావడం, క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో భారీ వేతనంతో ఉద్యోగం పొందడం, కెరీర్‌లో ఊహించనంతగా ఎదగడం, సవాళ్లు ఎదురైనా మీ నిజాయతీని కాపాడుకోవడం, కీర్తి ప్రతిష్ఠలు పొందడం, అందరి ఆదరాభిమానాలు సంపాదించడం, మరిన్ని అవకాశాలను అందుకోవడం ఇవన్నీ గెలుపుబాటలో మైలురాళ్లుగా చెప్పుకోవచ్చు. వైఫల్యం వచ్చినంత మాత్రాన జీవితం ముగిసినట్టుకాదు. ఒక్క విజయంతో అన్నీ సాధించానని అనుకోవడం ఎలా తప్పో.. ఒక్క అపజయంతో అన్నీ కోల్పోయానని కుంగిపోవడమూ సమంజసం కాదు. అయితే ఓటమి మొదట నిరాశకు గురిచేస్తుంది. అయినవారు కూడా చులకనగా చూస్తారన్న భావన కలిగిస్తుంది. ఆ ఆవేదనలోనే కూరుకుపోతే బతుకు పరుగు అక్కడితో ఆగిపోతుంది. లోతుగా ఆలోచిస్తే.. ప్రతి ఓటమీ ఓ అద్భుతమైన పాఠం చెబుతుంది. మిమ్మల్ని ఆలోచింపజేస్తుంది. పరిస్థితులను అవలోకనం చేసుకోమని బోధ చేస్తుంది. అందుకు తగ్గట్టుగా మిమ్మల్ని మీరు తీర్చిదిద్దుకోవాలని హెచ్చరిస్తుంది. ఉదాహరణకు ఒకసారి బ్రేక్ దెబ్బతిని బైక్ పైనుంచి పడిపోయామని అనుకోండి. ఆ తర్వాత నుంచి బైక్ ఎక్కిన ప్రతిసారీ.. బ్రేకులు సరిగ్గా పడుతున్నాయో లేదో చెక్ చేసుకోవడం అలవాటుగా మారుతుంది. ఇంటి గుమ్మానికి తల కొట్టుకుంటే, ఇకపై జాగ్రత్తగా నడవాలని గ్రహిస్తాం. గుమ్మం దాటిన ప్రతిసారీ.. తెలియకుండానే తలొంచుకుంటాం. ఓటమి నేర్పిన పాఠమే కదా ఇది. అయితే వాటిని గుర్తించి, అందుకు తగ్గట్టుగా నడుచుకుంటేనే ఓటమి మనల్ని గెలుపు తీరాలకు చేరువ చేస్తుంది. లేకపోతే.. జీవితంలో ముందుకు వెళ్లడం అసాధ్యమవుతుంది. ఓ వ్యక్తి పిండి వ్యాపారం చేసేవాడు. అందులో రాణించలేకపోయాడు. పశ్చిమ గాలులు విపరీతంగా వీయడం వల్ల పిండి గాలికి ఎగిరిపోయేది. మరోవైపు ఉప్పు వ్యాపారం చేసే వ్యక్తి లాభాలు గడించాడు. ఈ విషయం తెలిసిన మొదటి వ్యక్తి మనసు మార్చుకుని తనూ ఉప్పు వ్యాపారం చేద్దామనుకున్నాడు. ఉత్సాహంగా రంగంలోకి దిగాడు. అప్పటికి వర్షకాలం రావటంతో వానకు మొత్తం ఉప్పు కరిగిపోయి వ్యాపారంలో నష్టం వచ్చింది. పనిని ఎంచుకోవటంలో లోపమే ఇక్కడ వైఫల్యానికి కారణం. ఆఫ్రికాలో తమకు మార్కెట్ ఉంటుందో, లేదో తెలుసుకోవాలని ఓ సంస్థ ఇద్దరు సేల్స్‌మెన్‌లను అక్కడికి పంపింది. ఒకరు తూర్పు తీరానికీ, మరొకరు పశ్చిమ తీరానికీ వెళ్లారు. ఇద్దరూ ప్రాథమికంగా సర్వే చేసి తమ నివేదికలను సంస్థ యజమానికి పంపారు. 'ఇక్కడ ఒక్కరు కూడా షూ ధరించటం లేదు. ఇక్కడ అసలు మార్కెట్టే లేదు' అని మొదటి వ్యక్తి తన సర్వే సారాంశాన్ని పేర్కొన్నాడు. రెండో వ్యక్తి అందుకు భిన్నంగా 'ఇక్కడ షూ ధరించే వ్యక్తులు ఎవరూ లేరు. మనకు మార్కెట్ బ్రహ్మాండంగా ఉంటుంది. వెంటనే ఇన్వెంటరీ పంపండి' అన్నాడు. మనం చూసే దృష్టి కోణాన్ని బట్టి పరిస్థితులు ఉంటాయి! ఇద్దరిలో ఒకరు ఇక్కడ పరిస్థితులు మార్చలేమని భావిస్తే, మరొకరు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని గుర్తించాడు. గెలుపు, ఓటమి సహజం అనే వైఖరి ఉన్నవాళ్లు మొదటి రకం సాధారణ మనుషులు. ప్రతికూల పరిస్థితుల్లోనూ అనుకూలతను దర్శించగలిగిన వాడు రెండో వ్యక్తి తరహా మనిషన్నమాట! 'వైఫల్యం అంటే నేర్చుకోవడంలో తొలి ప్రయత్నం' అంటారు ఏపీజే అబ్దుల్ కలాం. ఓడిపోతామన్న భయం మనిషిని గెలుపునకు దూరం చేస్తుంది. అదే ఓటమిని స్వీకరించగల నైతిక ట్కస్థైర్యం ఉంటే.. గెలుపు బావుటా ఎగురవేయడం పెద్ద కష్టమేం కాదనిపిస్తుంది.

## ఓటమి అంటే..

వైఫల్యం వచ్చిందంటే మీరు ఓడిపోయినట్టు కాదు. విజయం కోసం మీరు తాపత్రయపడుతున్నారని! విజయం వరించలేకపోవడానికి కారణాలు అనేకం ఉంటాయి. మీరు పనిచేసే విధానంలో ఏదో లోపం ఉండొచ్చు. విజయాన్ని అందుకునేంత శక్తిసామర్థ్యాలను, సమయాన్ని వెచ్చించి ఉండకపోవచ్చు. అంతమాత్రానికే.. 'మనతో కాదు' అని తోకముడిస్తే గెలుపు అందని ద్రాక్షగానే మిగిలిపోతుంది. మరో రకంగా ప్రయత్నించి చూడండి! మరింత సమయం వెచ్చించండి. మరింత లోతుగా అర్థం చేసుకుంటే.. ఓటమి ఎంత ఎరుకతో ఉండాలో చెబుతుంది. ఆ దిశగా ప్రయత్నిస్తే విజయపథం కనిపిస్తుంది. ఉదాహరణకు శాస్త్రవేత్తలు చేసే ప్రతి ప్రయోగం విజయవంతమైతే.. సైన్స్‌లో ఇన్ని ఆవిష్కరణలకు ఆస్కారం ఉండేది కాదేమో! ప్రయోగాల్లో వైఫల్యమైన ప్రతిసారీ వాళ్లు మరో కొత్త ఆవిష్కరణకు నాంది పలికారు. మీ ఆలోచనలను 'రీ డైరెక్ట్' చేసుకోవడం వల్ల.. మరిన్ని ఆప్షన్లు ఎదురవుతాయి. కొత్త మార్గంలో ప్రయాణించగలుగుతారు. ఓటమి పాలైనంత మాత్రాన మీరు ఆత్మగౌరవాన్ని కోల్పోయినట్టు కాదు. మళ్లీ కొత్తగా ప్రయత్నించటానికి ధైర్యాన్ని పోగు చేసుకున్నారన్నమాట!! ఒక ఇంటర్వ్యూలో ఎంపిక కానంత మాత్రాన మీరు పనికిమాలిన వాళ్లు కాదని గ్రహించాలి. ఆ అపజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని మీ నైపుణ్యాలను నిజాయతీగా విశ్లేషించుకోవాలి. అప్పుడు గతంలో కన్నా గొప్ప అవకాశం మీ తలుపు తడుతుంది. ఓడిపోవటం అంటే మీకేదీ మిగలలేదని కాదు. కొత్తదారులలోకి మీరు అడుగుపెట్టవలసిన సమయం వచ్చిందని తెలుసుకోండి. పట్టుదల, ఏకాగ్రతతో ముందుకు వెళ్లండి. ఓడిపోవటం అంటే ప్రయత్నాన్ని ఆపేయమని కాదు. మరింత శక్తిని వెచ్చించి కష్టపడవలసిన అవసరం ఉందన్న సూచన అది. కొన్ని సంవత్సరాల పాటు అహోరాత్రులు కష్టపడితే గానీ విజయం సాధ్యం కాని సివిల్ సర్వీసు పరీక్షల్లో నాలుగోసారి, ఐదోసారి విజయం సాధిస్తున్నవారు ఎంతమంది లేరు. వాళ్లంతా తొలి ప్రయత్నాల్లో విఫలమైన వారేగా! ఓడిపోయారంటే మీరు సాధించలేరని కాదు. ఓర్పు, పట్టుదలతో మరింత ప్రయత్నించాలని అర్థం. ఒక మార్గంలో ఎదురయ్యే అపజయం.. ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకునేందుకు సిద్ధంగా ఉండమని సూచన చేస్తుంది. ఓడిపోయారంటే మీరు బలహీనులని కాదు. మరింత బలం పుంజుకోవాలన్నమాట! వరుస ఓటములు ఎదురైతే.. మీ జీవితం వృథా అని భావించొద్దు. మళ్లీ కొత్తగా ప్రారంభించటానికి ఓ సాకు దొరికిందని సంతోషించాలి. ఓడిపోయారంటే మీకు అవకాశం తప్పిపోయినట్టు కాదు. మీకు రెక్కలు ఎగరటానికి సిద్ధమవుతున్నాయని భావించాలి. మొత్తంగా ఓటమి అంటే గెలుపు వాయిదా పడటం మాత్రమే! ఆ గెలుపు తీరం చేరే దాకా అలుపెరగని పోరాటం కొనసాగించాల్సిందే! ఓటమి నేర్పిన గుణపాఠం.. గెలుపు పాఠాన్ని చెబుతుంది. జీవితంలో గెలిచినప్పుడు మనమే కాదు.ఎవరైనా సంతోషంగానే ఉంటారు. ఓడిపోయినప్పుడు కూడా నిబ్బరంగా ఉండటం, ధైర్యంగా వ్యవహరించటం ఎలాగో తెలిసి ఉండాలి. వైఫల్యాన్ని హుందాగా స్వాగతించ గలిగితే.. గెలుపు వంగి వంగి సలాములు చేస్తుంది. అందుకే వైఫల్యం ఎదురైనప్పుడు లక్షసార్లు ధన్యవాదాలు చెప్పండి. ఇతరుల నుంచి మీ వృత్తికి సంబంధించిన విషయాలు నేర్చుకోండి. ఇతరుల వైఫల్యాల నుంచి మీరు పాఠాలు నేర్చుకోగలిగితే తెలివైన వారు అనిపించుకుంటారు. వైఫల్యాలు మీ తలుపు తడుతున్నాయంటే, మీరు కొత్త పాఠాలు నేర్చుకుంటున్నారని భావించండి. ఆ పాఠాల వల్ల అచిర కాలంలోనే మీరు అద్భుతమైన విజయాన్ని అందుకోగలుగుతారు.

## విజయం సాధించాలంటే..

ఓటమి పాలైనప్పుడు ఎవరిని వాళ్లు నిందించుకుంటారు. ఇంట్లోవాళ్లు సరేసరి. కానీ, మీ అంతర్గత శత్రువులను జయించండి. సంకోచం, అనుమానం, ఆత్మన్యూనతా భావం, సెల్ఫ్ పిటీ అనేవి నాలుగు అంతర్ శత్రువులు. అవి లోపల నుంచి దాడి చేసి మిమ్మల్ని ఎదగనివ్వవు. ఆత్మవిశ్వాసంతో సంకోచాన్ని జయించండి. పరిపూర్ణ విశ్వాసంతో అనుమానాన్ని అధిగమించండి. సమతౌల్యంతో ఆత్మన్యూనతను ఎదుర్కోండి. స్వీయ క్రమశిక్షణతో సెల్ఫ్ పిటీని తరిమికొట్టండి. అన్నిటినీ మించి గతంలో ఉండిపోవద్దు. భవిష్యత్తులో విహరించొద్దు. వర్తమానంలో జీవించాలి. గతంలో ఎదురైన చేదు అనుభవాలు మన ఉత్సాహాన్ని చంపేస్తాయి. అలాగే భవిష్యత్తు పట్ల భయం అవరోధాలను ఎదుర్కొనే అవకాశాన్ని అడ్డుకుంటుంది. ఎవరు కాలాన్ని సద్వినియోగం చేసుకుంటారో వాళ్లు సత్ఫలితాలను సాధించగలుగుతారు. స్ఫూర్తినిచ్చే వ్యక్తుల కథలు చదవడం వల్ల ఉత్సాహం పొందొచ్చు. అలాగని విజయగాథలు చదువుతూ.. వాళ్లు సాధించిన దానికి మనం రొమ్ము విరుచుకోవాల్సిన పనిలేదు. ఓడిపోయిన వ్యక్తుల కథలు చదివితేనే.. ఓటమి తత్వం బోధపడుతుంది. విజేతల గాథలు సందేశాన్నిస్తాయి. ఓటమిపాలైన వ్యక్తుల కథలు గెలవడానికి కొత్త మార్గాలను నిర్దేశిస్తాయి. చివరిగా, పరాజయం అంటే ప్రయత్నించటంలో విఫలం కావటం. అంతే తప్ప అసలు ప్రయత్నించకపోవటం కాదు. ఈ సత్యాన్ని గ్రహించి మీ అదృష్టాన్ని మీరే పునర్ లిఖించుకోండి.

## చీమ చెప్పే సత్యం...

మీరెప్పుడైనా చీమల కదలికలను గమనించారా? వాటికి అంతరాయం కలిగించి చూడండి. అవి పక్కకు తొలిగి ముందుకు వెళ్లాటానికి ప్రయత్నిస్తాయే తప్ప ప్రయాణం ఆపవు. చీమలబారుకు అడ్డంగా ఓ చిన్నకర్రను అడ్డుపెడితే.. చీమలు తమ మార్గాన్ని మార్చుకొని కుడివైపు వెళ్తాయి. మరో కర్ర అడ్డం పెడితే.. అవి మళ్లీ కుడివైపు మళ్లుతాయి. ఇంకోసారి అడ్డుకోవటానికి ప్రయత్నించినప్పుడు వాటికి అర్థమైపోతుంది. ఈసారి అవి అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తాయి. అవి ఏ వైపూ తిరగకుండా.. కర్రపైకి ఎక్కి ప్రయాణించడం మొదలుపెడతాయి. వాన వచ్చినప్పుడు పక్షులు ఆశ్రయం కోసం చూస్తే, గద్దలు మేఘాలను దాటి పైకి ఎగురుతాయి. ఓటములు ఎదుర్కోవాలే కానీ, వాటి నుంచి పారిపోవద్దు. ఓటమిని ఢీ కొడితే.. విజయం తథ్యం.

## ఆర్థర్ ఆదర్శం...

ప్రసిద్ధ టెన్నిస్ ఆటగాడు ఆర్థర్ యాష్‌కు 1983లో గుండె సర్జరీ జరిగింది. ఆ సందర్భంగా అతనికి అందించిన రక్తం ఇన్‌ఫెక్షన్ కావడంతో ప్రాణాంతకమైన ఎయిడ్స్ వ్యాధి సోకింది. అతను మరణానికి చేరువయ్యాడు. అభిమానులకు గుండె పగిలినంత పనైంది. 'ఇంత దరిద్రమైన వ్యాధి మీకే రావాలా? భగవంతుడు మిమ్మల్నే ఎందుకు ఎంచుకున్నాడు?' అని కన్నీళ్లు పెట్టుకున్నారు. 'ఎందుకు ఎంచుకోకూడదు?' అని వాళ్లను తిరిగి ప్రశ్నించాడు ఆర్థర్. 'ప్రపంచ వ్యాప్తంగా 5,00,00,000 చిన్నారులు టెన్నిస్ ఆడాలని కోరుకుంటున్నారు. 50,00,000 మంది టెన్నిస్ నేర్చుకుంటున్నారు. 5,00,000 వృత్తిపరమైన శిక్షణ పొందుతున్నారు. 50,000 మంది సర్క్యూట్‌కి వస్తారు. 5,000 మంది తర్వాతి దశకు చేరుకుంటారు. అందులో వడపోత తర్వాత 500 మంది మిగులుతారు. 50 మంది గ్రాండ్‌శ్లామ్‌కి చేరతారు. నలుగురు సెమీఫైనల్ దాకా వెళతారు. ఫైనల్‌కి ఇద్దరు చేరతారు. ఒకే ఒక్కరు గెలుస్తారు. నేను విజేతగా కప్పు అందుకున్నప్పుడు%ొ% 'నేనే ఎందుకు?' అని దేవుణ్ని ప్రశ్నించలేదు. అప్పుడు 'నేనే ఎందుకు?' అని అడగనప్పుడు.. ఇప్పుడు 'నాకే ఎందుకు ?' అని అడగటం న్యాయమా? అన్నాడు ఆర్థర్. ఇది నిజంగా ఆలోచించవలసిన అంశం. చిన్న చిన్న ఓటములకే కుంగిపోయి ఆత్మహత్యలకు సిద్ధపడుతున్న వారు ఈ టెన్నిస్ స్టార్ నుంచి ఎంతో నేర్చుకోవాలి. జీవితంలో పరిస్థితులు సానుకూలంగా లేవని ఆవేదనకు గురయ్యే ప్రతి ఒక్కరికీ ఆర్థర్ ఆదర్శం.

## ఓడి గెలిచిన వాళ్లెందరో..


నేడు మనం విజేతలని ఆరాధిస్తున్న ఎందరో తొలిరోజుల్లో పరాజయం చవిచూసిన వాళ్లే. వారిలో క్రీడాకారులు, రాజకీయ ఉద్ధండులు, వ్యాపారవేత్తలు, కవులు, కళాకారులు ఎందరో కనిపిస్తారు. వాళ్లు కోరుకున్న ఫలితాలు రాకపోయినా, 'నీ వల్ల కాద'ని ఇతరులు వెనక్కి లాగినా.. రాజీపడలేదు. చిన్నచిన్న ఓటములకు కుంగిపోలేదు. మళ్లీ మళ్లీ శక్తి కూడదీసుకొని లంఘించారు. ఓటమిని జయించి.. గెలుపు శిఖరాలను అధిరోహించారు. చరిత్ర పుటలను తిరగేస్తే.. అలాంటి వారెందరో కనిపిస్తారు. వారిలో కొందరిని ఇక్కడ ప్రస్తావించుకుందాం.. ఆపిల్ సంస్థ సహ వ్యవస్థాపకుడు స్టీవ్‌జాబ్స్‌ను 1985లో ఆ సంస్థ నుంచి బయటికి పంపారు. 1990లో ఆ సంస్థ దాదాపు దివాళా తీసే స్థితికి చేరుకుంది. మళ్లీ 1997లో స్టీవ్ ఆపిల్ సీఈవోగా మళ్లీ బాధ్యతలు చేపట్టాడు. తరవాతి సంగతి మనకు తెలిసిందే! వాల్ట్ డిస్నీలో సృజనాత్మకత, ఊహాబలం తక్కువని పేర్కొంటూ 'సిటీ స్టార్' అనే ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నుంచి అతణ్ని తొలగించారు. దిగ్గజ దర్శకుడు స్పీల్ బర్గ్‌కూ చేదు అనుభవాలు లేకపోలేదు. యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియాకు అనుబంధంగా ఉన్న స్కూల్ ఆఫ్ సినిమాటిక్ ఆర్ట్స్ స్పీల్‌బర్గ్‌ని మూడుసార్లు తిరస్కరించింది. నాలుగో ప్రయత్నంలో అతనికి ప్రవేశం లభించింది. వాల్ట్ డిస్నీ, స్పీల్ బర్గ్ ఎంతటి సృజనాత్మకత కలిగిన వ్యక్తులో ప్రపంచమంతా తెలిసింది కదా! హైస్కూల్‌లో ఉండగా మైఖేల్ జోర్డాన్‌ను బాస్కెట్ బాల్ ఆటకు పనికిరాడని టీమ్ నుంచి బయటికి పంపారు. కానీ, అతను ఆ క్రీడలో ప్రపంచ ప్రఖ్యాత చాంపియన్‌గా నిలిచాడు. ఎగిరే యంత్రాన్ని కనుగొనడం అసాధ్యమని రైట్ సోదరులను ఎందరో చులకనగా చూశారు. ఆ మాటలకు వాళ్లు కుంగిపోయి ఉంటే.. విమానం ఆవిష్కరణ ఎప్పటికి జరిగి ఉండేదో! ప్రఖ్యాత నవలా రచయిత స్టీఫెన్‌కింగ్ మొదటి నవల 'కేరీ'ని దాదాపు 30 మంది ప్రచురణకర్తలు బాగాలేదంటూ వెనక్కి పంపారట. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక కాపీలు అమ్ముడైన నవలల్లో ఒకటిగా కీర్తి మూటగట్టుకున్న 'హారీపాటర్' నావెల్‌ను మొదట 12 మంది పబ్లిషర్స్ 'ఛీ' కొట్టారట. అబ్రహం లింకన్ అమెరికా అధ్యక్షుడు కాకముందు ఎన్నో వైఫల్యాలను చవిచూశాడు. ఐన్‌స్టీన్‌కు చదువు రాదని బడి నుంచి బయటికి పంపారు. తర్వాత రోజుల్లో కూడా అనేక యూనివర్సిటీలు ఆయనకు ప్రవేశం ఇవ్వలేదు. థామస్ ఎడిసన్ బల్బును కనుగొనడానికి ముందు వెయ్యి వైఫల్యాలను చవిచూశాడు. ప్రఖ్యాత శాస్త్రవేత్త మేరీ క్యూరీకి పోలాండ్ యూనివర్సిటీలో అడ్మిషన్ దొరకలేదు. దీంతో ఆమె ఫ్రాన్స్‌కు వెళ్లాల్సి వచ్చింది. ఇలా తరచి చూస్తే.. ఎందరో వ్యక్తులు శక్తులుగా ఎదగడానికి ముందు పతనం లోతులు చూసిన వాళ్లే అని తెలుస్తుంది. పాతాళానికి పడిపోయామని వాళ్లు కుంగిపోయి ఉంటే.. చరిత్రలో వాళ్ల ప్రస్తావన ఉండేది కదా కదా! ఓడిపోయారంటే మీరు సాధించలేరని కాదు.గెలుపు కోసం మరింత ప్రయత్నించాలని అర్థం. అపజయం పొందారంటే మీకు అవకాశం తప్పిపోయినట్టు కాదు. మీకు రెక్కలు ఎగరటానికి సిద్ధమవుతున్నాయని భావించాలి. ఫెయిల్యూర్ అంటే మీకేదీ మిగలలేదని కాదు.కొత్తదారులలోకి మీరు అడుగుపెట్టవలసిన సమయం వచ్చిందని తెలుసుకోండి. పట్టుదల, ఏకాగ్రతతో ముందుకు వెళ్లండి.

# అదానీ దుమారం




ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అత్యంత సన్నిహితుడైన గౌతమ్ అదానీకి అగ్రరాజ్యమైన అమెరికా అరెస్టు వారంట్ జారీచేయడంతో ఇండియాలో రాజకీయ దుమారం చెలరేగింది. భారతదేశంలో విద్యుత్తు ప్రాజెక్టుల కోసం రాజకీయ పెద్దలకు ముడుపులు ఇచ్చారనీ, పెట్టుబడుల సేకరణ సందర్భంగా నిజాలు దాచిపెట్టారనేవి అదానీపై ప్రధానమైన ఆరోపణలు. ఇవి అమెరికా చట్టాల ప్రకారం నేరాలనీ, వీటి ఉల్లంఘన ఎక్కడ జరిగినా తమ న్యాయవ్యవస్థ వదిలిపెట్టదనీ అమెరికా అంటున్నది. భారత కుబేరుడిని ప్రపంచ పెద్దన్న అమెరికా జైలుకు పంపేందుకు సిద్ధమైందన్న వార్త మన దేశంలో సహజంగానే ప్రకంపనలు సృష్టించింది. స్టాక్‌మార్కెట్ కుప్పకూలింది. ముఖ్యంగా అదానీ గ్రూప్ షేర్లు దారుణంగా దెబ్బతిన్నాయి. ఒక్కరోజులోనే కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. అదానీ విషయమై పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీలు హంగామా చేస్తున్నాయి. ఇది టీ కప్పులో తుఫానులా సమసిపోతుందా? లేక పైకప్పులు ఎగరగొట్టే వాయుగుండమవుతుందా? అనేది ఇదమిద్ధంగా చెప్పలేం. మోదీ ప్రాపకంలోనే వివాదాస్పద పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ అంచెలంచెలుగా ఎదిగి ప్రపంచ కుబేరుడయ్యారన్న సంగతి మరువరాదు. ఏది ఎలా ఉన్నప్పటికీ అదానీ గ్రూప్ సంస్థలకు హిండెన్‌బర్గ్ ఉదంతాన్ని మించిన నష్టాన్ని అమెరికా అరెస్టు వారంటు కలిగించిందని చెప్పక తప్పదు. అదానీ ప్రతిధ్వనులు మన రాష్ట్రంలోనూ వినిపించాయి. అదానీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఢిల్లీలో నిప్పులు చెరుగుతుంటే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అదే అదానీకి ఎర్రతివాచీ పరచి స్వాగతిస్తుండటం విస్మయం కలిగించింది. ఇప్పుడు అమెరికా వారంటు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అదానీతో జరిపిన సయ్యాటలపైకి అందరి దృష్టి మరోమారు మళ్లింది. వివాదాస్పద పారిశ్రామికవేత్త రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు ఇదివరకూ ప్రయత్నాలు జరుపకపోలేదు. రాష్ట్రంలో 20 వేల మెగావాట్ల థర్మల్ ప్లాంట్ కోసం అదానీ గ్రూప్ వస్తే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సున్నితంగా తిరస్కరించడం తెలిసిందే. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. అధిష్ఠానం వైఖరికి భిన్నంగా అదానీపై ప్రత్యేకాభిమానం ప్రదర్శించడం విడ్డూరం. ప్రస్తుత వివాదాలు ముసురుకున్న వేళ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మసమర్థనలో పడింది. అందులో భాగంగానే అదానీ ఇచ్చిన విరాళంపై యూటర్న్ తీసుకున్నది. స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన రూ.100 కోట్ల విరాళం తిరస్కరిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హడావుడిగా ప్రకటించారు. అదానీతో సహా ఏ సంస్థ నుంచీ తెలంగాణ సర్కారు విరాళాలు తీసుకోలేదని మీడియా సాక్షిగా వివరణ ఇచ్చుకున్నారు. అధిష్ఠానం అల్టిమేటంతోనే ఆయన అందుకు సిద్ధమయ్యారనేది తెలుస్తూనే ఉంది. అంతటి ఇరకాటంలోనూ విపక్ష పార్టీపై బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు ఆపలేదు. కేంద్ర ప్రాజెక్టులను బీఆర్ఎస్ ఖాతాలో వేసేందుకు విఫలయత్నం చేసి అభాసుపాలయ్యారు. దావోస్‌లో అదానీ గ్రూప్‌తో అట్టహాసంగా కుదుర్చుకున్న వేల కోట్ల రూపాయల ఒప్పందాలను రద్దు చేసుకుంటారా? దీనిపై రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ వివరణ ఇచ్చుకోవాల్సి ఉన్నది.

# వీటిని రోజూ తీసుకుంటే చాలు కొలెస్ట్రాల్ ఎంత ఉన్నా సరే కరిగిపోతుంది



ప్రస్తుతం చాలా మంది నిత్యం గంటల తరబడి కూర్చుని పనిచేసే ఉద్యోగాలు చేస్తున్నారు. దీని వల్ల ఒత్తిడి బారిన పడుతున్నారు. అలాగే శారీరక శ్రమ కూడా ఉండడం లేదు. అస్తవ్యస్తమైన జీవన విధానాన్ని పాటిస్తున్నారు. రాత్రిపూట సరిగ్గా నిద్రించడం లేదు. జంక్ ఫుడ్‌కు బాగా అలవాటు పడ్డారు. ఇంట్లో వండిన ఆహారాల కన్నా బయటి ఆహారాలనే అధికంగా తింటున్నారు. అలాగే ధూమపానం, మద్యపానం చేస్తున్నారు. ఇవన్నీ శరీరంలోని కొలెస్ట్రాల్‌ను పెంచేందుకు కారణాలు అవుతున్నాయి. శరీరంలో కొలెస్ట్రాల్ చేరితే రక్తనాళాల్లో అడ్డంకులు వస్తాయి. దీంతో రక్త సరఫరాకు ఆటంకం ఏర్పడుతుంది. ఫలితంగా అది హార్ట్ ఎటాక్‌కు దారి తీస్తుంది. కనుక హార్ట్ ఎటాక్ రావొద్దంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవన శైలిని పాటించాల్సి ఉంటుంది.

## పసుపు..

ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను రోజూ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. చాలా మంది ఇళ్లలో పసుపును విరివిగా ఉపయోగిస్తుంటారు. అయితే ఇది మనకు నిజంగా ఆరోగ్య ప్రదాయిని అని చెప్పవచ్చు. దీన్ని ఆయుర్వేదంలో ఎక్కువగా ఉపయోగిస్తారు. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. పసుపులో కర్క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రక్తనాళాలను క్లీన్ చేసి వాటిని ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. కనుక పసుపును రోజూ ఏదో ఒక విధంగా ఆహారంలో భాగం చేసుకోవాలి. దీంతో గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు.

## తులసి ఆకులు..

కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించడంలో తులసి ఆకులు కూడా బాగానే పనిచేస్తాయి. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ ఆకులు యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కూడా కలిగి ఉంటాయి. అందువల్ల తులసి ఆకులను రోజూ 4 చొప్పున పరగడుపునే తింటుంటే కొలెస్ట్రాల్ లెవల్స్‌ను కరిగించుకోవచ్చు. దీని వల్ల గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో మెంతులు కూడా బాగానే పనిచేస్తాయి. వీటిల్లో ఫైబర్ అదికంగా ఉంటుంది. అలాగే సాపోనిన్స్ అనే సమ్మేళనాలు మెంతుల్లో ఉంటాయి. ఇవి శరీరంలో అధికంగా ఉండే కొలెస్ట్రాల్‌ను బయటకు పంపేస్తాయి. రాత్రి పూట మెంతులను కొన్ని తీసుకుని నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం పరగడుపునే వీటిని తినాలి. ఇలా చేస్తుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గిపోతాయి.

## దాల్చిన చెక్క..

శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించడంలో దాల్చిన చెక్క కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. దీన్ని రోజూ కషాయం రూపంలో తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. దాల్చిన చెక్క నీళ్లను తాగడం వల్ల షుగర్ లెవల్స్ కూడా తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. రోజూ ఉదయం అల్లం రసం సేవించడం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగుపడుతుంది. దీంతో బీపీ తగ్గుతుంది. అలాగే శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్ కూడా తగ్గుతాయి. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. కనుక వెల్లుల్లిని కూడా రోజూ తినాలి. రోజూ ఉదయం పరగడుపునే 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్‌ను సహజసిద్ధంగానే తగ్గించుకోవచ్చు.

# శీతాకాలం ఎండ ఎంత మేలో!



సూర్యకిరణాలు శరీరాన్ని స్పర్శించడం వల్ల దేహం విటమిన్-డిని తయారు చేసుకుంటుంది. విటమిన్- డి కోసం శరీరాన్ని ఎండకు ఉంచేందుకు శీతాకాలం అనువైనది. ఈ కాలంలో ఎండ వేడి తక్కువగా ఉంటుంది. చల్లదనం వల్ల శరీరం బిగుసుకుపోయి, చర్మం పగుళ్లతో ఉంటుంది. ఉదయాన్నే ఎండకు ఉండటం వల్ల కండరాల కదలిక తేలిక అవుతుంది. శరీరానికి కావాల్సినంత విటమిన్-డి తయారు కావాలంటే రోజులో కనీసం 15 నిమిషాల నుంచి 30 నిమిషాల పాటు ఎండలో ఉండాలి. చర్మం ఎర్రగా ఉండేవాళ్లు ఎండకు తక్కువ సమయం ఉండాలి. నల్లని చర్మం ఉండేవాళ్లు ఎక్కువ సమయం ఎండలో గడపాలి. విటమిన్-డి వల్ల ఎముకలు క్యాల్షియాన్ని ఎక్కువగా శోషించుకోగలుగుతాయి. కాబట్టి ఎముకలు బలంగా ఉంటాయి. ఆస్టియోపొరోసిస్ సమస్య రాదు. ఎండలో ఉన్నప్పుడు మానసికోల్లాసం కలుగుతుంది. అలాగే రుతువులు మారినప్పుడు కలిగే మానసిక సమస్యలు తొందరగా తొలగిపోతాయి. గుండె పనితీరుని విటమిన్-డి మెరుగుపరుస్తుంది. హైపర్ టెన్షన్‌ని తగ్గిస్తుంది. సో, చలికాలంలో బారెడు పొద్దెక్కే వరకూ పడుకోకుండా.. ఉదయం ఎండలో ఎక్కువ సమయం గడిపే ప్రయత్నం చేయడం చాలా అవసరం అని గుర్తించండి.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710